**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు..

PEN SATTA Telugu Daily





సంపుటి : 4 | సంచిక :45 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | బుధవారం 8 జూలై 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


## ఏపీలో శాంసంగ్ సిటీని ఏర్పాటు చేయండి

### ఎల్‌జీ, శాంసంగ్, హ్యుందయ్, అపాక్ట్ సంస్థల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ



దక్షిణకొరియా పర్యటనలో భాగంగా మూడోరోజు ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్, ఎల్‌జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ, శాంసంగ్, హ్యుందయ్ మోబిస్, అపాక్ట్ కంపెనీల ప్రతినిధులతో మంత్రి లోకేశ్ మంగళవారం వరుస భేటీలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై వారితో చర్చించారు. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ విస్తరణలో భాగంగా విశాఖపట్నంలో ఒక ఇంజినీరింగ్ సెంటర్/జీసీసీ ఏర్పాటుచేయాలని సంస్థ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్(గ్లోబల్) సీఈవో ల్యూ జె చెయాల్, ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్(ఇండియా) సీఈవో హాంగ్ జు జియోన్‌లతో వేర్వేరుగా భేటీ అయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. 'శ్రీసిటీ, పరిసర ప్రాంతాల్లో డిస్‌ప్లే మాడ్యూళ్లు, సెన్సర్లు, పవర్ ఎలక్ట్రానిక్స్ తయారీ


- మిగతా2లో

## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా..

- భారత ప్రధాని ఈవెంట్‌కు రికార్డు స్థాయి ఏర్పాట్లు
- ఈ వారం ఆస్ట్రేలియాలో పర్యటించనున్న ప్రధాని నరేంద్ర మోదీ
- మెల్‌బోర్న్‌లో జరగనున్న 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు
- ఈవెంట్‌కు 30,000 మంది వస్తారని అంచనా వేస్తున్న అధికారులు
- భారత్–ఆస్ట్రేలియా సంబంధాలు విలువలపై ఆధారపడ్డవని చెప్పిన హైకమిషనర్
- క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారంపై దృష్టి సారించిన ఇరు దేశాలు

- మిగతా2లో





## ఒక్క కారు పాడైందని నిరూపించండి

- ఈ20 పెట్రోల్‌పై గడ్కరీ సవాల్
- ఈ20 పెట్రోల్‌తో వాహనాలకు నష్టం జరగలేదన్న గడ్కరీ
- విమర్శలను పెయిడ్ ప్రచారంగా అభివర్ణించిన కేంద్ర మంత్రి
- మైలేజీ తగ్గడంపై సోషల్ మీడియాలో వినియోగదారుల ఆందోళన

- మిగతా2లో

# ఇథనాల్ తయారీకి ప్రత్యేక పాలసీ

- సంపద సృష్టి.. సర్క్యులర్ ఎకానమీ.. ప్రభుత్వ విధానం
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ.9,076 కోట్ల పెట్టుబడులకు ఆమోదం
- తద్వారా 10,531 మందికి ఉపాధి



పెట్రోల్, డీజిల్‌లో కలిపేందుకు భారీగా ఇథనాల్ అవసరమని.. ఇథనాల్, మీథేన్, ఏవియేషన్ ఫ్యూయల్ పాలసీని సిద్ధం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. సంపద సృష్టి, సర్క్యులర్ ఎకానమీ అనేది ప్రభుత్వ విధానమని అన్నారు. సచివాలయంలో 19వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశం సీఎం అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. సమావేశంలో రూ. 9,076. 11 కోట్ల పెట్టుబడులను బోర్డు ఆమోదించింది. తద్వారా 10,531 మందికి ఉపాధి లభించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'భవిష్యత్తులో పెరిగే ఇథనాల్ డిమాండ్‌ను అందిపుచ్చుకోవాలి. ఇథనాల్ బ్లెండింగ్‌ను 40% పెంచితే.. మొక్కజొన్న రైతులకు అదనపు ఆదాయం లభిస్తుంది. ఇథనాల్ తయారీ రంగంలో వచ్చే అన్ని పెట్టుబడులనూ ప్రోత్సహించాలి' అని సూచించారు. రెండేళ్లలో 339 ప్రాజెక్టులను ఆమోదించామని.. రూ. 11,86,271 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, 10,41,821 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి.

**100 ఎక్స్‌పీరియన్స్ సెంటర్ల ఏర్పాటు లక్ష్యం**

పర్యాటక రంగంలో అపార అవకాశాలున్నాయని సీఎం పేర్కొన్నారు. 'తిమ్మమ్మ మర్రిమాను సహా రాష్ట్రవ్యాప్తంగా 100 పర్యాటక ప్రాంతాల దగ్గర ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు ఏర్పాటు చేయాలి. పోలవరం, దిండి, గండికోట, కంభం చెరువు, లంబసింగి తదితర ప్రాంతాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. లంబసింగి, అరకు సమీపంలో రిసార్టుల ఏర్పాటుకు జిందాల్ సంస్థ

- మిగతా2లో

## ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు..




- భారత్‌తో 200 మిలియన్ డాలర్ల డీల్
- ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు విక్రయించేందుకు భారత్ ఒప్పందం
- సుమారు రూ.1900 కోట్లతో డీల్
- ఫిలిప్పీన్స్, వియత్నాం తర్వాత బ్రహ్మోస్ కొన్న మూడో దేశం ఇండోనేషియా
- అస్త్రా క్షిపణులు, సాంకేతిక బదిలీపైనా కీలక ఒప్పందాలు
- భారత్, రష్యా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణి అభివృద్ధి



### దేశంలో స్కూల్ డ్రాప్‌అవుట్లు తగ్గుముఖం

- విద్యారంగంలో కీలక పురోగతి- కేంద్రం నివేదిక
- 2025–26లో ప్రాథమిక నుంచి సెకండరీ వరకు డ్రాప్‌అవుట్ రేటు గణనీయంగా తగ్గినట్లు కేంద్ర విద్యాశాఖ నివేదిక
- దాటిన దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02కోట్ల మార్కు
- పాఠశాల విద్య పనితీరు సూచీలో చండీగఢ్ అగ్రస్థానం

### నౌకలపై దాడులు.. ఇరాన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ అమెరికా

ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులు చేసింది. హర్మూజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై దాడులు జరిగిన గంటల వ్యవధిలోనే ఇరాన్ సైనిక స్థావరాలు, నౌకాశ్రయాల మౌలిక

- మిగతా2లో

# పర్యాటక, చారిత్రక ప్రాంతాల్లో ఏఐ సేవలు

- ఆస్క్ ఏఐ క్యూఆర్ కోడ్‌తో స్థల పురాణం, సాంస్కృతిక నేపథ్యం
- దేశంలో తొలి ఏఐ ఆధారిత పర్యాటక రాష్ట్రంగా ఏపీ
- మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




రాష్ట్రంలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాల్లో స్థలపురాణం, సాంస్కృతిక నేపథ్యం, ఇతర అంశాలను తెలుసుకునేందుకు ఏఐ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద మంగళగిరిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం, శ్రీ పానకాల లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పరిధిలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. దేశంలో తొలి ఏఐ ఆధారిత పర్యాటక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని ఆయన పేర్కొన్నారు. సచివాలయంలో మంత్రి సమక్షంలో మంగళవారం ట్రావెల్ సంస్థ ఎక్స్‌ప్లర్జర్ ప్రతినిధులు, పర్యాటకశాఖ అధికారులు అవగాహన ఒప్పందం చేసుకున్నారు.

- మిగతా2లో

## సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకోం

### సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి




వైకాపా ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌ను ఇష్టానుసారంగా తిట్టించిన జగన్.. ఇప్పుడు సామాజిక మాధ్యమాలను ఆసరాగా చేసుకుని కూటమి నాయకులను కించపరిచేలా వ్యాఖ్యలు పెట్టిస్తున్నారని సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మండిపడ్డారు. ప్రజాస్వామ్యం గురించి నటుడు ప్రకాశ్‌రాజ్ తమకు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని దెప్పిపొడిచారు. హక్కుల పేరిట విద్వేషాలు రెచ్చగొట్టేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా వ్యవహరించినా, ఇతరుల వ్యక్తిత్వాన్ని హననం చేసేలా ఎవరు మాట్లాడినా చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. సచివాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. 'అధికారంలో ఉన్నప్పుడు రాయలసీమ, ఉత్తరాంధ్ర అంటూ ప్రాంతాల మధ్య విద్వేషాలను జగన్ రెచ్చగొట్టారు.

- మిగతా2లో

# ఇథనాల్ తయారీకి ప్రత్యేక పాలసీ

-మొదటిపేజీ తరువాయి

ఆసక్తి వ్యక్తంచేస్తోంది. ఏటికొప్పాక, కొండపల్లి, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడ, పొందూరు కళారూపాల్ని తీర్చిదిద్దాలి. సూర్యలంక బీచ్ మాస్టర్ ప్లాన్‌ను త్వరగా రూపొందించాలి. కుప్పంలో కంగుంది కోట, చిత్తూరు జిల్లాలో ఎలిఫెంట్ సఫారీలను అభివృద్ధి చేయాలి. పర్యాటక రంగం నుంచి జీఎస్‌డీపీ వాటా పెరిగేలా చూడాలి' అని చంద్రబాబు ఆదేశించారు. పర్యాటక అభివృద్ధికి అనుగుణంగా హోటల్ గదులు పెద్దఎత్తున అందుబాటులోకి వస్తున్నాయని.. 2024లో 4,390 గదులు ఉంటే.. రెండేళ్లలో 9,364 గదుల నిర్మాణానికి అనుమతులు ఇచ్చినట్లు చెప్పారు. పునరుత్పాదక విద్యుత్ రంగానికి సంబంధించి సోలార్ సెల్స్ తయారీ పరిశ్రమలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. 'రైల్వే టెర్మినళ్లను ఎంఎస్ఎంఈ పార్కులతో అనుసంధానించాలి. కొత్తగా ఏర్పాటయ్యే పరిశ్రమలు.. హరిత విద్యుత్‌ను వినియోగించేలా చూడాలి. బీపీసీఎల్, యుద్ధ విమానాల ప్రాజెక్టులను త్వరగా గ్రౌండింగ్ చేయాలి' అని సూచించారు.

**ఎస్ఐపీబీ ఆమోదించిన పెట్టుబడులివీ..**

వెల్‌కమ్ హోటల్స్(ఐటీసీ గ్రూప్) నెల్లూరు జిల్లాలో డీఎస్ఆర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ ఫోర్ స్టార్ హోటల్ ఏర్పాటుకు ప్రతిపాదన. రూ.139.92 కోట్ల పెట్టుబడి.. 180 మందికి ఉపాధి.

వైఎస్సార్ కడప జిల్లాలో రూ.52.10 కోట్ల పెట్టుబడితో మాధవి లీజర్ అండ్ స్టేస్ ప్రైవేట్ లిమిటెడ్ త్రీ స్టార్ హోటల్ ఏర్పాటుకు ప్రతిపాదన. 400 మందికి ఉపాధి.

వైఎస్సార్ కడప జిల్లాలో శ్రీనివాసం ఎమ్యూజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.68.69 కోట్ల పెట్టుబడితో ఎమ్యూజ్‌మెంట్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదన. 690 మందికి ఉపాధి.

విజయవాడలో వజ్ర హాస్పిటాలిటీ ఎల్‌ఎల్‌పీ రూ.62.40 కోట్ల పెట్టుబడితో హోటల్, ఎగ్జిబిషన్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదన. తద్వారా 450 మందికి ఉపాధి.

తిరుపతి జిల్లా సత్యవేడు మండలం చిన్నఎట్టిపాకంలో రూ.255 కోట్లతో ఇంటిగ్రేటెడ్ లాజిస్టిక్స్ పార్కు ఏర్పాటు.. 400 మందికి ఉపాధి.

అనకాపల్లి జిల్లా పరవాడ ఇండస్ట్రియల్ పార్కులో అక్షల్ గ్రీన్‌టెడ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,600 కోట్ల పెట్టుబడితో సోలార్ సెల్ అండ్ మాడ్యూల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదన. 750 మందికి ఉపాధి.

బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో బెర్రి అల్లాయిస్ లిమిటెడ్ రూ.1,200 కోట్ల పెట్టుబడితో ఇంటిగ్రేటెడ్ మాంగనీస్ సెంటర్, డీఆర్ఐ అండ్ కార్బన్ పేస్ట్ ప్లాంటు ఏర్పాటుకు ప్రతిపాదన. 831 మందికి ఉపాధి.

కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి, ఎర్రగుడి గ్రామాల్లో స్వర్ణగిరి గోల్డ్‌మైన్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం జియో మైసూర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.689 కోట్ల పెట్టుబడి. తద్వారా 1,750 మందికి ఉపాధి.

విశాఖపట్నం జిల్లా ఆనందపురంలో రూ.1,008 కోట్ల పెట్టుబడితో ఈకోబాక్స్ ఇండస్ట్రియల్ ఎసెట్-4 ప్రైవేట్ లిమిటెడ్(గూగుల్ వేర్‌హౌస్ పార్ట్‌నర్) లాజిస్టిక్స్ అడ్ లైట్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రతిపాదన. 5,000 మందికి ఉపాధి. విశాఖపట్నంలోని కాపులుప్పాడ దగ్గర అదానీ ఫౌండేషన్ రూ.2,200 కోట్ల పెట్టుబడితో ప్రీమియర్ స్కిల్, ఎడ్యుకేషన్, హెల్త్‌కేర్ అండ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టం ఏర్పాటు. తిరుపతి జిల్లా శ్రీసిటీలో మొండెలేజ్ ఇండియా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,801 కోట్ల పెట్టుబడితో ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదన.

# ఏపీలో శాంసంగ్ సిటీని ఏర్పాటు చేయండి

-మొదటిపేజీ తరువాయి

కేంద్రాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. వాణిజ్య ప్రయోజనాల కోసం చిల్లర్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేయండి' అని కోరారు. ఈ ఏడాది చివరికి శ్రీసిటీలో రూ.5,000 కోట్లతో ఏర్పాటుచేసే మూడో యూనిట్ ద్వారా వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించాలని భావిస్తున్నామని.. తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హాంగ్ జు జియోన్ తెలిపారు. కాకినాడ పోర్టు సమీపంలో పాలీస్టైరిన్ తయారీ కేంద్రం ఏర్పాటుచేయాలని ఎల్‌జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రతినిధులను మంత్రి లోకేశ్ కోరారు. ఆ సంస్థ ప్రెసిడెంట్ అండ్ ఎల్‌జీ ఓవర్సీస్ హోల్డింగ్ కంపెనీస్ హెడ్ యున్-జు కోహ్‌తో భేటీ అయ్యారు. మంత్రి మాట్లాడుతూ.. 'మూలపేటలో ప్రపంచస్థాయి నాఫ్తా క్రాకర్ కేంద్రాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించండి. ఎస్ఏఎఫ్ బయో ఇథనాల్, జీవ ఇంధనాల తయారీ కేంద్రం ఏర్పాటుచేయండి' అని కోరారు.

**ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ప్రతినిధులతో సమావేశమైన మంత్రి లోకేశ్**

**డేటాసెంటర్లు ఏర్పాటుచేయండి**

రాష్ట్రంలో డేటాసెంటర్లు, సర్వర్ తయారీ, సర్వీసింగ్‌తో కూడిన ఫుల్ ఏఐ-కంప్యూట్ స్టాక్‌గా తీర్చిదిద్దే అంశాన్ని పరిశీలించాలని శాంసంగ్ ప్రతినిధులను లోకేశ్ కోరారు. డెడికేటెడ్ శాంసంగ్ సిటీని ఏపీలో నిర్మించాలని ప్రతిపాదించారు. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్(దక్షిణ కొరియా) సీనియర్ డైరెక్టర్, అపాక్ ఎంఎక్స్ బిజినెస్ హెడ్ హెలెనా పార్క్, బి2బి బిజినెస్ డైరెక్టర్ హీసూ యాంగ్, ఎంటర్‌ప్రైజెస్ బిజినెస్ గ్లోబల్ సేల్స్ హెడ్ వీపీ జున్‌లతో మంత్రి భేటీ అయ్యారు. 'ఏపీలో ఏఐ-రెడీ హైపర్‌స్కేల్ డేటాసెంటర్లను అభివృద్ధి చేయండి. విశాఖపట్నంలోని ఓఎస్ఏటీ క్లస్టర్ కేంద్రంగా కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మొబైల్స్ కోసం ఒక ఓఎస్ఏటీ కేంద్రాన్ని ఏర్పాటుచేసే అంశాన్ని పరిశీలించాలి. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో 133 క్యూబిట్ ఐబీఎం క్వాంటమ్ సిస్టమ్-2పై పరిశోధనకు శాంసంగ్ ఆర్‌అండ్‌డీ విభాగాన్ని ఏర్పాటుచేయండి. అమరావతిలో శాంసంగ్ హెవీ ఇంజినీరింగ్, దుగరాజపట్నంలో నౌకానిర్మాణ క్లస్టర్ అభివృద్ధికి శాంసంగ్ హెవీ ఇండస్ట్రీస్ నిపుణులను నియమించండి' అని కోరారు.

**హనా మైక్రాన్ పెట్టుబడులు పెట్టేలా..**

హనా మైక్రాన్, ఇతర ఏఎస్ఏటీ (అసెంబ్లింగ్, ప్యాకేజింగ్, టెస్టింగ్) సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని అపాక్ట్ కంపెనీ సీఈఓ సియాంగ్ డాంగ్ లీతో భేటీలో లోకేశ్ కోరారు. 'ఏఐఎస్‌పీ భాగస్వామ్యంతో ఏపీలో అపాక్ట్ కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నందుకు ధన్యవాదాలు. ఏఎస్ఏటీ సెమీకండక్టర్‌కు సంబంధించి యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఏపీ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోండి' అని ప్రతిపాదించారు. విశాఖపట్నంలోని ఏఎస్ఐపీ జాయింట్ వెంచర్ పనులు త్వరలో ప్రారంభిస్తామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదలను పరిశీలిస్తామని డాంగ్ లీ తెలిపారు.

**అపాక్ట్ సీఈఓ సియాంగ్ డాంగ్ లీతో లోకేశ్**

రాష్ట్రంలో ఈవీ సెమీకండక్టర్ల హబ్ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలించాలని మంత్రి లోకేశ్ హ్యుందయ్ మోబిస్ సంస్థను కోరారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌ప్రెసిడెంట్ యంగ్ బిన్ కిమ్, వైస్‌ప్రెసిడెంట్ హన్స్ఫోక్ పార్క్‌లతో మంత్రి భేటీ అయ్యారు. 'తిరుపతి/అనంతపురం సమీపంలో ఈవీ కాంపొనెంట్ అండ్ బ్యాటరీ సిస్టమ్స్ తయారీ కేంద్రం, విశాఖపట్నంలో హ్యుందయ్ మోబిస్ ఆర్ అండ్ డి/ఇంజినీరింగ్ విభాగాన్ని ఏర్పాటుచేయాలి' అని కోరారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని యంగ్ బిన్ కిమ్ తెలిపారు.

# పర్యాటక, చారిత్రక ప్రాంతాల్లో ఏఐ సేవలు

-మొదటిపేజీ తరువాయి

నీవు (ఎన్ఐవీయూ) ఏఐ ప్లాట్‌ఫాం వినియోగ విధానాన్ని వివరించారు. 'అస్క్ ఏఐ' పేరుతో ఉన్న క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకర్లతో మాట్లాడారు.

**వాయిస్, టెక్స్ట్ రూపంలో 130 భాషల్లో..**

"ఎక్స్‌ప్లర్జర్‌తో పర్యాటకశాఖ చేసుకున్న ఈ ఒప్పందం మూడేళ్ల పాటు కొనసాగనుంది. చారిత్రక అంశాలు, ఇతరత్రా అంశాలు తెలుసుకునేందుకు ఈ సంస్థ రాష్ట్రంలోని కోటలు, బీచ్‌లు, చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, పర్యాటక ప్రాంతాల వద్ద క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటుచేస్తుంది. దాన్ని స్కాన్‌చేస్తే వాయిస్ లేదా టెక్స్ట్ రూపంలో 130 భాషల్లో మనం కోరిన వివరాలను అందిస్తుంది. ఈ సేవలు పూర్తిగా ఉచితం. గోదావరి, కృష్ణా పుష్కరాల్లోనూ వీటిని వినియోగిస్తాం" అని మంత్రి వివరించారు. కార్యక్రమంలో పర్యాటకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్, ఎక్స్‌ప్లర్జర్ వ్యవస్థాపకుడు జితిన్ భాటియా, ఏపీటీఏ సీఈవో పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ నుంచి వారణాసి, కోల్‌కతాకు విమానాలు**

విజయవాడ (పటమట), న్యూస్‌టుడే: విజయవాడ నుంచి వారణాసి, కోల్‌కతా నగరాలకు ఇండిగో నూతన విమాన సర్వీసులను ఆగస్టు 13 నుంచి ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు మోహిత్‌కృష్ణ, సుభానీ తెలిపారు. ప్రతి మంగళ, గురు, శనివారాల్లో విమానాలు వెళ్తాయి. కొత్త సర్వీసుల పోస్టర్‌ను రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం విజయవాడలో ఆవిష్కరించారు. 6ఈ-6501 విమానం మధ్యాహ్నం 2.10కి కోల్‌కతా నుంచి బయలుదేరి వారణాసి (3.55కి బయల్దేరుతుంది) మీదుగా సాయంత్రం 5.50కి విజయవాడ వస్తుంది. 6ఈ-6502 విజయవాడ నుంచి సాయంత్రం 6.20కి బయలుదేరి వారణాసి (రాత్రి 8:15) మీదుగా రాత్రి 10.15కి కోల్‌కతా వెళ్తుందని తెలిపారు.

# సామాజిక మాధ్యమాల ద్వారా వ్యక్తిత్వ హననానికి పాల్పడితే ఊరుకోం

-మొదటిపేజీ తరువాయి

ప్రజలు ఛీత్కరించినా ఆయన ఆలోచనా ధోరణి మారలేదు. 2019కి ముందు కోడికత్తి, తుని రైలు దహనం, బాబాయ్ హత్య ఘటనలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి వచ్చిన ఆయన ఇప్పుడు అంతకంటే ఘోరంగా గంజాయి బ్యాచ్, రౌడీ మూకలను వెనకేసుకుని కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు. 2014-19 మధ్య అమరావతిని రాజధానిగా శాసనసభలో తెదేపా ప్రభుత్వం ప్రకటించినప్పుడు ప్రతిపక్షనేత జగన్.. మావిగన్ గురించి ఎందుకు మాట్లాడలేదు. అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానుల పేరిట మూడు ప్రాంతాలతో ఆడుకున్నారు. ఇప్పుడు దానిని గాలికొదిలేశారు. తెదేపా 2019 ఎన్నికల్లో ఓడిపోయినా అమరావతే రాజధానిగా ఉండాలంటూ పోరాడింది. జగన్‌ది నిలకడలేని మనస్తత్వం. తన నోటికొచ్చిందే సిద్ధాంతమన్నట్లు ఆయన ప్రవర్తిస్తున్నారు. రాజధానిపై విద్వేషాలు రగిల్చేందుకు గంజాయి బ్యాచ్‌లు, రౌడీషీటర్లను అమరావతికి తీసుకొచ్చి రైతుల పేరిట నాటకాలాడుతున్నారు' అని మంత్రి దుయ్యబట్టారు.

## నౌకలపై దాడులు.. ఇరాన్‌పై మళ్లీ విరుచుకుపడ్డ అమెరికా

-మొదటిపేజీ తరువాయి

సదుపాయాలపై విరుచుకుపడింది. ఈమేరకు యుఎస్ సెంట్రల్ కమాండ్ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతర్జాతీయ జలమార్గంలో అమాయక పౌరులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ మూల్యం చెల్లించుకునేలా.. అమెరికా దళాలు ఈ దాడులు చేపట్టాయని పేర్కొంది. ఇరాన్ (×త్ఖుఅ) వైమానిక రక్షణ వ్యవస్థలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, క్షిపణి నిల్వలు, డ్రోన్‌ల ప్రయోగ స్థావరాలను తమ సేనలు లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఇరాన్ నౌకాశ్రయాల మౌలిక సదుపాయాలపైనా దాడులు చేసినట్లు చెప్పారు. ఖేష్మ్, బందర్ అబ్బాస్‌లలో పేలుళ్ల శబ్దాలు వినిపించినట్లు ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. నాటో కూటమి శిఖరాగ్ర సమావేశం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తుర్కియేలో ఉన్న సమయంలో ఈ దాడులు జరిగాయి.

**చమురు విక్రయాల లైసెన్స్ రద్దు..**

ఈ దాడులకు ముందే చమురు విక్రయాలకు సంబంధించి ఇరాన్ లైసెన్స్‌ను అమెరికా (ఖూూా) రద్దు చేసింది. హర్మూజ్‌లో ఇరాన్ చర్యలు ఆమోదయోగ్యం కావని, అందుకే లైసెన్స్‌ను రద్దు చేసినట్లు ఓ అమెరికా అధికారి తెలిపారు. ఈ చర్యను ఇరాన్ విదేశాంగశాఖ తీవ్రంగా ఖండించింది. ఇది తాత్కాలిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని పేర్కొంది. దీని పర్యవసానాలకు అమెరికా ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పింది.

## రిజర్వేషన్ల ఫలాలు అందిపుచ్చుకోవాలంటే విద్యే మార్గం: పేరెల్లి ఎలీషా మాదిగ



ఎం ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు ఈతలపాక వేణు మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ 32 వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు ఆశీలమెట్ట లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ పేరెల్లి ఎలీషా మాదిగ!(విశాఖ జిల్లా ఇన్చార్జ్/ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి) పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు పూలమాలలు వేసి ,ఎం ఆర్ పి ఎస్ జెండాను ఎగరవేసి...మంద కృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పేరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రధాన అజెండా అయిన రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాటం చేసి 1ఆగస్టు 2024 న సుప్రీంకోర్టు ద్వారా సాధించుకుంది. ఈ ఉద్యమం 30 ఏళ్లుగా ఒకవైపు రిజర్వేషన్ల వర్గీకరణ కోసం పోరాడుతూనే...మరోవైపు సమాజంలో ఉన్న బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం గుండె జబ్బు పిల్లల ఉద్యమం ద్వారా ఆరోగ్యశ్రీని, వికలాంగుల హక్కుల పోరాట సమితిని స్థాపించి దివ్యాంగులకు పెన్షన్లు పెంపు మరియు వృద్ధుల, వితంతుల ఉద్యమం ద్వారా పెన్షన్లు పెరిగే విధంగా పోరాటలు చేసి సాధించి ఈ సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఫలితాలను అందించి అండగా నిలిచింది అన్నారు. ప్రస్తుతం గో టు విలేజ్ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో మాదిగలు , 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం ద్వారా సాధించుకున్న రిజర్వేషన్లు అందిపుచ్చుకోవాలంటే విద్య ఒకటే మార్గం కాబట్టి ప్రతి ఒక్కరు వారి పిల్లల్ని బాగా చదివించి రిజర్వేషన్ ఫలాలు అందుకొని విద్య,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ రంగాలలో అవకాశాలు అంది పుచ్చుకొని సమాజంలో సమానత్వంతో జీవించాలని తెలియజేశారు. సమావేశం అనంతరం చదువుతున్న పిల్లలకు ప్రోత్సాహాన్ని అందించే విధంగా పుస్తకాలు, పలకలు మరియు వృద్ధులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి , ఈతలపాక శ్యామ్ ( చిన్ని) జోరీగల గణేష్, సవరపు జయకుమార్ మాదిగ ( ఎం ఎస్ పి జిల్లా నాయకులు), గంట్యాడ శ్రీను మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఇతలపాక వేణు, ఈతలపాక చిన్ని, గంట్యాడ శ్రీను మాదిగ గార్ల ఆధ్వర్యంలో ఆసిల్ మెట్టలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

## అన్నవరంలో 8 కిలోల గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్



**భీమిలి,జూలై:07** విశాఖపట్నం జిల్లా భీమిలి పరిధిలోని అన్నవరం గ్రామంలో 8 కిలోల గంజాయితో ముగ్గురు వ్యక్తులను సిటీ టాస్కోఫర్స్ పోలీసులు మంగళవారం సాయంత్రం అరెస్ట్ చేశారు.అన్నవరం గ్రామంలోని ఓ ఇంటిలో గంజాయి నిల్వ ఉంచినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు సిటీ టాస్కోఫర్స్ సీఐ భాస్కర్రావు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న గంజాయిని తదుపరి విచారణ నిమిత్తం భీమిలి పోలీసులకు అప్పగించినట్లు టాస్కోఫర్స్ అధికారులు తెలిపారు.

## విశాఖలో ఘనంగా రెండో రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ - 2026

* ట్రోఫీ ఆవిష్కరించిన పంచకర్ల రమేష్ బాబు.





**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 07:**పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు విశాఖపట్నం లో 'రెండవ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్షిప్ -2026' ట్రోఫీని ఘనంగా ఆవిష్కరించారు. ఇంట ర్నేషనల్ ఒకినావన్ షోరిన్ ర్యు సెబు కాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ నిర్వహించ బడుతోంది. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ ?యువతే దేశ సంపద అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయ సాధనే లక్ష్యంగా,
ఆదర్శంగా తీసుకుని దేశంలో, రాష్ట్రంలో ఎంతోమంది కరాటే నేర్చుకుని బ్లాక్ బెల్ట్స్ సాధించారని కొనియాడారు.
ఒక దేశపు సంపద అంటే కేవలం నదులు, ఖనిజాలు, అరణ్యాలు మాత్రమే కాదు కళలు, క్రమ శిక్షణతో తయారయ్యే యువతే అసలైన సంపద. అటువంటి వారే 'వికసిత్ భారత్' నిర్మాణ రూపకర్తలు అని పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దృఢమైన శరీరం, చురుకైన బుద్ధి, బలమైన వ్యక్తిత్వం వైపు దేశ యువతను నడి పించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
పెందుర్తి నియోజక వర్గం లోని కోట నరవ పెద్ద నరవ, ఎస్ టి బి ఎల్ ప్రాంతాల నుండి దాదాపు 100 మంది విద్యార్థులు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం కరాటే సాధన చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన వారందరూ ఆగష్టు 22, 23 తేదీలలో వైజాగ్ లో జరగబోయే నేషనల్ టోర్న మెంట్ లో పాల్గొంటారని ఆయన వెల్లడించారు. ఈ టోర్నమెంట్ గ్రాండ్ సక్సెస్ అవ్వాలని నిర్వాహకులను ఆశీర్వదించారు. ?ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ప్రతినిధులు, జనార్దన శ్రీకాంత్ (88వ వార్డ్ అధ్యక్షులు, జనసేన పార్టీ) గల్లా శ్రీనివాసరావు (మార్కెటింగ్ డైరెక్టర్, జనసేన పార్టీ)?, ఎస్. శ్రీను (టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ డ జనరల్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ ఒకినావన్ షోరిన్ ర్యు సెబు కాన్ ఆంధ్రప్రదేశ్ కరాటే అసోసియేషన్), ఏ.వాసు దేవరావు (ఆర్గనైసింగ్ సెక్రటరీ), అసోసియేషన్ ప్రెసిడెంట్ డ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కె. శివ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ పై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సమీక్ష.

* సైబర్ నేరాల బాధితులకు హోల్డ్ మనీ వాపస్ చేయుటకు ప్రత్యేక ప్రాధాన్యత.



**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 07:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో తేదీ.11.07.2026 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో ఇరు పార్టీలు వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించుకునే విధంగా ఉన్నతాధికారులతో, స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రాజీపడదగ్గ క్రిమినల్ కేసులు, ఆర్థిక సైబర్ నేరాల కేసుల పురోగతిని ఆయన పరిశీలించారు.
కేసుల పరిష్కారంలో 10% పెంపుదలే లక్ష్యం: సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత లోక్ అదాలత్ ఫలితాల కంటే ఈసారి మెరుగైన ప్రదర్శన కనబరచాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసుల పరిష్కారాల సంఖ్యను కనీసం 10 శాతం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అన్ని స్టేషన్ల అధికారులు తమ పరిధిలోని అర్హత కలిగిన కేసులను గుర్తించి, ఇరు పక్షాల వారికి తగిన కౌన్సిలింగ్ నిర్వహించి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయ అధికారుల సమన్వయంతో కేసుల త్వరితగతిన పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. సైబర్ మోసాలకు గురైన జిల్లా లోని బాధితులు నష్టపోయిన సొమ్మును పోలీస్ శాఖ వెంటనే స్పందించి వివిధ బ్యాంకు ఖాతాలలో ఫ్రీజ్/హోల్డ్ చేయించడం జరిగింది. సదరు హోల్డ్ చేయబడిన సొమ్మును చట్టపర మైన ప్రక్రియ ద్వారా బాధితులకు త్వరితగతిన తిరిగి అప్పగించేలా చర్యలు చేపట్టాలని, సైబర్ క్రైమ్ విభాగంతో సమన్వయపరచుకొని సంబంధిత ఎస్.హెచ్.ఓ లు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్లు ప్రతిరోజూ తమ పరిధి లోని కేసుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు. ప్రజలు, సుదీర్ఘకాలంగా కోర్టు కేసులతో ఇబ్బంది పడుతున్న ఇరు పక్షాల వారు ఈ లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా, కోర్టు ఖర్చులు లేకుండా తమ వివాదాలను సామరస్య పూర్వకంగా పరిష్కరించు కోవాలని జిల్లా పోలీస్ శాఖ తరపున విజ్ఞప్తి చేయడమైనది.

# బాలల హక్కుల పరి రక్షణలో నిర్లక్ష్యం వహించ రాదు.






**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 07:**బాల్య వివాహాల పై ప్రత్యేక దృష్టి సారించాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్ సభ్యుడు ఉండవల్లి గాంధీ బాబు, మండల గంగా సూర్యనారాయణ తెలిపారు. బాలల హక్కుల పరి రక్షణలో నిర్లక్ష్యం వహించరాదని కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధీ బాబు, మండల గంగా సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం అనకాపల్లి జిల్లా రెవిన్యూ డివిజనల్ కార్యాలయం సమావేశ మందిరంలో బాలల హక్కుల పరి రక్షణ పై మహిళా, శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగం, కార్మిక శాఖ, విద్యా శాఖ, పోలీసు శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, బీసీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు, ట్రాన్స్ పోర్ట్ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, డిఆర్డిఏ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో గాంధీ బాబు, గంగా సూర్యనారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఇ.శ్రీనివాసరావు, బాలల సంక్షేమ సమితి, ఛైర్పర్సన్ ఎమ్.ఆర్.ఎల్.రాధ, జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిని ఎన్.సూర్య లక్ష్మీ, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎమ్.రమేష్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరి రక్షణ కమిషన్ సభ్యుడు మాట్లాడుతూ బాలల హక్కుల పరి రక్షణలో ప్రతి శాఖ అధికారి పూర్తి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. బాల కార్మికుల నిర్మూలన, బాల్య వివాహాల నిరోధం, పోక్సో కేసుల దర్యాప్తు, బాధితుల పునరావాసం, బాలల అక్రమ రవాణా నివారణ, టీనేజ్ ప్రెగ్నెన్సీ, గంజాయి కేసులు, పాఠశాల మానేసిన పిల్లలను తిరిగి విద్యలో చేర్చడం వంటి అంశాల పై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. పోక్సో కేసుల్లో నమోదైన ఎఫ్ఐఆర్‌లు, బాధిత పిల్లలకు అందించిన పరిహారం, పునరావాస చర్యలు, జనన ధ్రువీకరణ పత్రాల జారీ, వివిధ శాఖల సమన్వయం పై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల్లో బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు పరిశుభ్రమైన వసతి, సురక్షిత మైన తాగునీరు, పారిశుధ్యం, నాణ్య మైన ఆహారం, ఆరోగ్య సేవలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలల హక్కుల పరి రక్షణలో ఏ శాఖ నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించబోమని, జిల్లా స్థాయిలో గుర్తించిన సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదికతో పాటు తగిన సిఫారసులు సమర్పిస్తామని తెలిపారు. ఎమ్.జి.సూర్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో జిల్లా స్థాయి అన్ని శాఖలతో సమీక్ష నిర్వహించి బాలల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి బాలుడి సంక్షేమం, భద్రత రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ క్రమంలో కశింకోటలో గల బాలసధనాన్ని, సుందరయ్య పేటలో గల దయ చైల్డ్ కేర్ హోమ్ అనే స్వచ్ఛంద సంస్థ ను కూడా కమిషన్ సందర్శించడం జరిగింది.
సమావేశానంతరం బాల్య వివాహాల చట్టవిరుద్ధం పోస్టర్, దత్తత, 24 గంటల ఉచిత నెంబర్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, టీనేజ్ ప్రెగ్నెన్సీ పోస్టర్స్ ఆవిష్కరించారు.
ఈ సమావేశం లో మెడికల్ డిపార్ట్ మెంట్, విద్యా శాఖ, ఎస్సీ, ఎస్టీ బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మిక శాఖ, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఆఫీసర్ జ్యువినెల్ వెల్ఫేర్ డిపార్ట్ మెంట్, పంచాయతీ రాజ్ శాఖ, సచివాలయ శాఖ, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ అధికారులు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఐ.టి.ఐ. మొదటి విడత ప్రవేశాల కౌన్సిలింగ్ షెడ్యూల్.




**అనకాపల్లి, పెన్ సత్తా, జులై 07 :** జిల్లాలో గల 02 ప్రభుత్వ, 31 ప్రైవేట్ ఐ.టి.ఐ లలో 2026 విద్యా సంవత్సరానికి గాను మొదటి విడత ప్రవేశాల కొరకు తేదీ 11-07-2026 నుండి 15-07-2026 వరకు ప్రభుత్వ ఐ.టి.ఐ. నర్సీపట్నం నందు కౌన్సిలింగ్ నిర్వహించబడునని ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ ఎల్. గౌరీమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ ప్రవేశాల కొరకు ఆన్‌లైన్ ద్వారా మొత్తం 1,165 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, అర్హులైన అభ్యర్థుల మొబైల్ ఫోన్లకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం పంపించడం జరుగుతోందన్నారు. ఒకవేళ ఎస్ఎంఎస్ రాని అభ్యర్థులు, తమ యొక్క ఎస్ఎస్సి జిపిఏ ర్యాంక్ ప్రకారము క్రింది షెడ్యూల్ ను చూసుకుని కౌన్సిలింగ్‌కు అభ్యర్థులు తమ యొక్క అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో ప్రభుత్వ ఐ.టి.ఐ. నర్సీపట్నం నందు హాజరు కావాల్సిందిగా కోరారు. తేదీ 11-07-26న ఉదయం 9-00 గంటలకు ర్యాంక్ నెంబర్ 1 నుండి 101 వరకు, ఎస్ఎస్సి గ్రేడ్ 10 టూ 8.3 వరకు, అదే విధంగా మధ్యాహ్నం 01:00 గంటకు ర్యాంక్ నెంబర్102 నుండి 197 వరకు, ఎస్ఎస్సి గ్రేడ్ 8.2 టూ 7.7వరకు కౌన్సిలింగ్‌కు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. తేదీ 12-07-26 ఉ.09:00 నుండి ర్యాంక్ నెంబర్ 198 నుండి 331 వరకు, ఎస్ఎస్సి గ్రేడ్ 7.6 టూ 7.0 వరకు, మధ్యాహ్నం 01:00గంటకు ర్యాంక్ నెంబర్ 332 నుండి 421, ఎస్ఎస్సి గ్రేడ్ 6.8 టూ 6.7 వరకు హాజరు కావాల్సి ఉంటుంది.
తేదీ13-07-26 ఉదయం 09:00గంటలకు ర్యాంక్ నెంబర్ 422 నుండి 652 వరకు, ఎస్ఎస్సి గ్రేడ్ 6.6 టూ 5.8వరకు, అదే విదంగా మధ్యాహ్నం 01:00 గంటకు ర్యాంక్ నెంబర్ 653 నుండి 735 వరకు, ఎస్ఎస్సి గ్రేడ్ 5.7 టూ 5.4 వరకు హాజరు కావాల్సి ఉంటుంది. తేదీ 14-07-26 ఉదయం 09:00 గంటలకు ర్యాంక్ నెంబర్ 736 నుండి 892, ఎస్ఎస్సి గ్రేడ్ 5.3 టూ 5.0 వరకు, మధ్యాహ్నం 01:00 పీఎం ర్యాంక్ నెంబర్ 893 నుండి1165, ఎస్ఎస్సి గ్రేడ్ 4.8 టూ 1.5 వరకు కౌన్సిలింగ్ కొరకు హాజరు కావాల్సి ఉంటుంది. 15-07-26 09:00 ఏఎం జనరల్ ఫోల్: (ర్యాంక్ నెంబర్: 1 నుండి 1165 వరకు) అల్ గర్ల్స్, ఈడబ్ల్యూఎస్ డ ఆథెర్ కాండిడేట్స్.
ఇతర వివరాలకు, కౌన్సిలింగ్‌కు సంబంధించిన సందేహాల కొరకు క్రింది నెంబర్లలో సంప్రదించవచ్చు.
9491987334, 8885887333, 9618322824, 8331983723, 9133925788.

## కార్మికులకు కనీస వేతనం 26,000 పెంచాలి.




**పరవాడ, పెన్ సత్తా, జులై 07**: కార్మికులకు కనీస వేతనం 26 వేలకి పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఫార్మా సిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ పరిశ్రమల్లో వేతన సవరణ చేసి అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26,000 చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కార్మికుల వేతనాలు పెంచే వరకు పోరాడాలని కార్మికులకు గనిశెట్టి పిలుపు నిచ్చారు. మంగళవారం పరవాడ మండలం లోని లంకెలపాలెంలో సిఐటియు మండల సమన్వయకమిటీ సమావేశం మండల కన్వీనర్ ఎం రమణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ ఐదేళ్లకొకసారి వేతన సవరణ చేయవలసిన వున్నా 2007 సంవత్సరం నుండి వివిధ పార్టీలు అధికారంలో ఉండి వేతనాలు పెంచలేదన్నారు. నేడు కూటమి ప్రభుత్వం కూడా కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ ఇరవై ఆరు వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు సూచనలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేసేయని అన్నారు. తెలంగాణ, కర్ణాటక తదిత రాష్ట్రాల్లో వేతనం పెంచిన ఆంధ్ర రాష్ట్రంలో ఫార్మా, సెక్యూరిటీ గార్డ్స్, ఎన్ టి పి సి, ఇండస్ట్రియల్ పార్క్ లో కార్మికుల వేతనాల్లో మార్పు రావడంలేదని అన్నారు. ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజన పథకం కార్మికుల, వివో ఏ, జీవీఎంసీ కాంటాక్ట్ కార్మికులు, వీఆర్ఏ అతి తక్కువ వేతనాలతో ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటుంది అన్నారు. వేతనాలు పెంపు జరిగే వరకు ప్రతి కార్మికులు ఈ ఉద్యమంలో కలిసి రావాలని గనిశెట్టి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొండలరావు, దేవి, సన్యాసిరావు, శివమ్మ, వర వెంకటి, స్వాతి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ లొ పచ్చదనం పరిడవిల్లెలా కృషి చేయాలి.

* శంకర్ నాయక్, జెసిఇఇ, ఎపి పిసిబి.



**విశాఖపట్నం, పెన్ సత్తా, జులై 07:**విశాఖ లొ పచ్చదనం పరిడవిల్లెలా కృషి చేయాలి అని ఎపి పిసిబి జెసి ఇఇ శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఎపి పిసిబి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ నేతృత్వంలో నావికా దళానికి చెందిన నెవల్ ఆర్మమెంట్ విభాగం అధికారి విజయ్ కు 200 మొక్కలు అందజేశారు. అంతకు ముందు నావికా దళానికి చెందిన మరో శాఖకు 200 మొక్కలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం, మన చుట్టూ ఉండే వాతావరణం ఆహ్లోదకరంగా ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. తాము ఈ ఏడాది ఎన్విరాన్మెంట్ డె సందర్భంగా పలు మొక్కలు పంపిణీ చేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ముకుంద మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి చాలా కాలంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అని వివరించారు.
మొక్కలు పంపిణీ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పాల్గొని మాట్లాడారు. నేవల్ ఆర్మమెంట్ విభాగం నుంచి పలువురు పాల్గొన్నారు.

## గూడుపమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు





**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 07:**మండలంలోని రేబాక గూడుపమ్మ తల్లి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. సమీప గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి భక్తులు రేబాక ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలో ఉన్న అమ్మవారిని, అష్టాదశ శక్తిపీఠాల దేవతామూర్తులను, ఉపాలయాలను భక్తుల దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయంలో అమ్మవారికి హారతులు ఇచ్చారు. ఎస్ రాయవరం ధర్మవరం పోస్టల్ ఫ్యాక్టరీ లేబర్ కాంట్రాక్టర్ మామిడి వరహాలరావు కార్మికులతో కలిసి ఆలయానికి వచ్చారు. ఆయనను ఆలయం తరఫున ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహుకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అనేకమంది ఇక్కడే వంటలు చేసుకుని ఎంతో సందడిగా గడిపారు. పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

# స్టీల్ ప్లాంట్ రోడ్లో రైతులకు ఉపయోగపడేలా యూటర్న్ ఏర్పాటు చేయాలి





- కాగిత రైతుల డిమాండ్
- తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన కాగిత రైతులు

**నక్కపల్లి, పెన్ సత్తా, జులై 07:** ఏపీఐఐసీ ద్వారా నూతనంగా నిర్మిస్తున్న స్టీల్ ప్లాంట్ రోడ్ లో రైతుల రాకపోకలకు ఉపయోగపడే విధంగా యూటర్న్ పాయింట్ ఏర్పాటు చేయాలని కాగిత రైతులు డిమాండ్ చేస్తున్నారు. స్టీల్ ప్లాంట్ రోడ్డుకు ఎగువన సుమారు 400 ఎకరాల పంట భూములు ఉన్నాయి. కాగిత గ్రామం ఊర చెరువు పక్కనుండి ఎగువ ప్రాంతాల్లో ఉన్న పంట భూములకు, ఎన్ నరసాపురం గ్రామానికి రాకపోకలు సాగించేందుకు రైతులు గ్రావెల్ రోడ్డు ఏర్పాటు చేశారు. ఇదే రహదారిలో ఎగువ ప్రాంతంలో ఉన్న భూములలో పంటలు పండించేందుకు, పశువుల మేతకు నిత్యం వందలాది మంది రైతులు రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో పేదలకు పంపిణీ చేసిన జగనన్న కాలనీకి ఇదే రహదారి. ఏపీఐఐసీ ద్వారా ఏర్పాటు చేస్తున్న స్టీల్ ప్లాంట్ రోడ్ నిర్మాణంలో ఈ రహదారికి అడ్డుగా డివైడర్ ఏర్పాటు చేస్తున్నారు. దీంతో రైతులు రోడ్డు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం ప్రయాణించే రహదారిలో కాకుండా వేరేచోట యూటర్న్ ఏర్పాటు చేయడం వల్ల రైతులకు ఎటువంటి ఉపయోగం లేదు. అలాగే పంట పొలాల్లోకి వెళ్లే రైతులకు పశువులకు రాంగ్ రూట్ ప్రయాణం చేయవలసి వస్తుంది. వేరే చోట ఏర్పాటు చేస్తున్న యూటర్న్ వల్ల ఎటువంటి ఉపయోగం లేకపోగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతులు డివైడర్ పనులను అడ్డుకున్నారు.దీంతో రోడ్డు నిర్మాణ సంబంధిత నిర్వాహకులు ఉన్నతాధికారులకు అర్జీ పెట్టుకోవాలని సూచించారు. దీనిలో భాగంగా మంగళవారం వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కాగిత రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిటి నారాయణరావుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతంశెట్టి బాబ్జి, దేవవరపు శివ, పోతంశెట్టి గోవిందు, వెంకటేశ్వరరావు, గుమ్మెల్ల స్వామి, గట్టెం రాజు వైసిపి నాయకులు గొర్ల గోవిందరావు, సాది రెడ్డి శ్రీనివాసరావు, తల్లా భార్గవ్, అల్లాడ కొండబాబు, గంటా తిరుపతిరావు తదితరులు ఉన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన యార్లగడ్డ.





- పేదలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తోంది యార్లగడ్డ వెంకట రావు.
- కూటమి ప్రభుత్వంలో వైద్య సహాయం వేగంగా అందుతోంది ఎమ్మెల్యే.
- గత 20 రోజుల్లో 154 మందికి రూ.94.70 లక్షల సీఎంఆర్ఎఫ్ సహాయం.
- ఈ నెల 17 న కేసరపల్లిలో హెచ్‌సీఎల్ ఉచిత ఏఐ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం.
- యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే నా లక్ష్యం యార్లగడ్డ.
- సీ-డాక్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయన్న ఎమ్మెల్యే.
- పోలవరం--ఏలూరు కాలువ అనుసంధానం, హెచ్‌ఎల్‌బీ పనులు త్వరలో ప్రారంభం.
- గన్నవరాన్ని ఉద్యోగాల హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం యార్లగడ్డ.

**గన్నవరం, పెన్ సత్తా, జులై 07:**పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 112 మంది లబ్ధిదారులకు రూ.70,63,663 విలువైన వైద్య సహాయ చెక్కులను మంగళవారం గన్నవరం లోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. మండలాల వారీగా బాపులపాడు మండలానికి చెందిన 47 మందికి రూ.33,30,271, గన్నవరం మండలానికి చెందిన 40 మందికి రూ.26,20,132, ఉంగుటూరు మండలానికి చెందిన 19 మందికి రూ.10,93,214, విజయవాడ రూరల్ మండలానికి చెందిన ఆరుగురికి రూ.3,00,561 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్య సహాయం అందుతోందన్నారు. అత్యవసర వైద్య చికిత్సలకు ముందుగానే ఎల్‌వోసీలు జారీ చేయడంతో పాటు, చికిత్స అనంతరం ఖర్చు చేసిన మొత్తంలో అర్హత మేరకు ప్రభుత్వం తిరిగి చెల్లిస్తోందని చెప్పారు. పేదలకు ఇది ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. గత 20 రోజుల వ్యవధి లోనే గన్నవరం నియోజకవర్గంలో 154 మంది లబ్ధిదారులకు రూ.94.70 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అధిక మొత్తంలో వైద్య ఖర్చులు చేసిన వారికి ప్రస్తుతం అందుతున్న సహాయాన్ని మరింత పెంచాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ నెల 17 న కేసరపల్లిలో హెచ్‌సీఎల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించనున్నామని, గన్నవరం నియోజకవర్గ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెమీకండక్టర్, కంప్యూటర్ సైన్స్ తదితర రంగాలకు సంబంధించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను కూడా ప్రారంభించేందుకు హెచ్‌సీఎల్‌తో చర్చలు జరిపినట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన రోజు నుంచి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. అశోక్ లే లాండ్ పరిశ్రమను తిరిగి తీసుకుని వచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించామని, హెచ్‌సీఎల్ లానే మరిన్ని ఐటీ సంస్థలను గన్నవరానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సీ-డ్యాక్ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని, అది ఏర్పడితే ప్రాంతీయ యువతకు అత్యాధునిక సాంకేతిక శిక్షణతో ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని వివరించారు. అలానే పోలవరం కుడి కాలువ--ఏలూరు కాలువ అనుసంధానానికి రూ.38 కోట్ల పరిపాలన అనుమతులు రావడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని చెప్పారు. అలాగే అత్కూరు--ఉంగుటూరు రహదారి పై ఏలూరు కాలువ పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.20.75 కోట్ల పరిపాలన అనుమతులు లభించడం సంతోషకరమన్నారు. ఈ రెండు ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రైతులకు శిక్షణ కార్యక్రమం





**కసింకోట, పెన్ సత్తా, జులై 07:** మండలం లోని కసింకోట గ్రామం వ్యవసాయ శాఖ, ఆత్మ వారి సౌజన్యంతో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనకాపల్లి వ్యవసాయ సహాయ సంఖ్యలు కే ధనలక్ష్మి మాట్లాడుతూ వ్యవసాయంలో సమగ్ర పోషక ఎరువులు వినియోగం, వ్యవసాయంలో అధిక దిగుబడిలు సాధించడంతో పాటు నేల సారాన్ని కాపాడు కోవడానికి సమగ్ర పోషక ఎరువులు వినియోగం ఎంత అవసరం అని అన్నారు. ఇందులో రసాయన ఎరువులతో పాటు, సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు సమతుల్యంగా ఉపయోగించాలని అన్నారు. కేవలం రసాయన ఎరువుల పై మాత్రమే ఆధారపడకుండా నేల పరీక్షలు ఆధారంగా అవసర మైన మోతాదులో ఎరువులు వాడితే పంటలు బాగా పెరుగుతాయని, దిగుబడి మెరుగుపడి, నేల సార పెరుగుతుందని పంట దిగుబడి మెరుగవుతుందని, ఎరువులు ఖర్చు తగ్గుతుందని, పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. రైతులు సమగ్ర పోషక ఎరువులు వినియోగం పాటించి సుస్థిర వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. బీసీటీ – కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయంలో సమగ్ర పోషక ఎరువులు వినియోగం రైతులు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అదే విధంగా ప్రతి రైతు తప్పనిసరిగా రసాయనికి ఎరువులు బదులుగా, జీవన ఎరువులు వాడాలని తెలిపారు. రైతులు ఈ జీవన ఎరువులు వాడకము వాడకం వలన భూమి సారవంతం అవుతుందని తెలిపారు. అదే విధంగా రైతులు సేంద్రియ వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం పద్ధతులు పాటించాలని అన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎం. స్వప్న మాట్లాడుతూ రైతులు అందరూ తప్పనిసరిగా సమగ్ర పోషక ఎరువులు వినియోగం పాటించాలని తెలిపారు. అదే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకములు, రాయితీలు గురించి వివరించారు. ఆత్మ ఏటీఎం పి రామకృష్ణ మాట్లాడుతూ ఆత్మ, వ్యవసాయ శాఖ ద్వారా ప్రతి మండలంలో రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సమగ్ర పోషక ఎరువులు వినియోగం పై రైతులుకు అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.

## రెండో రోజు కొనసాగిన దస్తావేజు లేఖరుల నిరసన

నిలిచిపోయిన రిజిస్ట్రేషన్లు



**నక్కపల్లి, పెన్ సత్తా జూలై 07:**జీవో నెంబర్ 396 ను రద్దు చేయాలంటూ దస్తావేజు లేఖర్లు చేపట్టిన పెన్ డౌన్ కార్యక్రమం రెండవ రోజు కొనసాగింది. ప్రభుత్వం వెంటనే రిజిస్టర్ కార్యాలయాల ప్రైవేటీకరణ జీవోను ఉప సంహరించు కోవాలని మంగళవారం నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు బ్లాకర్లు పెన్ డౌన్ నిర్వహించారు. దీంతో రెండో రోజు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా నక్కపల్లి దస్తావేజు లేఖరుల అధ్యక్షుడు దాతారం మురళీకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దస్తావేజు లేఖరుల వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం పి పి పి విధానములో సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం వలన దస్తావేజు లేఖరుల వృత్తిని కోల్పోయి వీధిన పడే అవకాశం ఉందని ప్రభుత్వం దస్తావేజులేఖరులకు లైసెన్స్ విధానాన్ని ఏర్పాటు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.జీవో నెంబర్ 396 ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర వైసీపీ కార్యదర్శి వీసం రామకృష్ణ జిల్లా వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు గొర్ల గోవిందు దస్తావేజులేఖర్ల పెన్ డౌన్ కార్యక్రమానికి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తల్లా భార్గవ్ అల్లాడ కొండబాబు, శ్రీను ఎన్వి రమణబాబు, నూకరాజు, సాయి తేజ, సూర్యనారాయణ, గోవిందు,రమేష్ లోవరత్నం తదితరులున్నారు.


# మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం.

**పరవాడ, పెన్ సత్తా, జులై 07:** పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల పై నేరాల నివారణ -- మహిళల భద్రత అంశం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి. కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రభుత్వం, పోలీసు శాఖ అమలు చేస్తున్న చట్టాలు, భద్రతా చర్యల పై వివరించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, చిన్నారులకు గుడ్ టచ్ -- బాడ్ టచ్ గురించి అవగాహన కల్పించి, ఎటువంటి వేధింపులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అలాగే మహిళల భద్రత కోసం పోలీసు శాఖ చేపడుతున్న ప్రత్యేక చర్యలు, డయల్-112, షీ టీమ్స్ సేవలు, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించే విధానం గురించి వివరించారు. మహిళలు తమ హక్కులను తెలుసు కొని ధైర్యంగా ముందుకు రావాలని, మహిళల పై జరిగే నేరాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజలు, మహిళలు, యువతులు పాల్గొన్నారు.



# దేశంలో స్కూల్ డ్రాప్‌అవుట్లు తగ్గుముఖం

దేశంలోని పాఠశాల విద్యా వ్యవస్థలో 2025-26 విద్యా సంవత్సరంలో కీలకమైన పురోగతి నమోదైంది. ముఖ్యంగా విద్యార్థుల స్కూల్ డ్రాప్‌అవుట్ రేటు గణనీయంగా తగ్గగా, సెకండరీ స్థాయిలో చేరికలు, కొనసాగింపు రేట్లు మెరుగుపడ్డాయి. అలాగే దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02 కోట్ల మార్కును దాటింది. ఈ వివరాలను కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన యూడైస్ ప్లస్ (ఖణ×ూజుం) 2025-26 నివేదిక వెల్లడించింది. నివేదిక ప్రకారం గత మూడు విద్యా సంవత్సరాలతో పోలిస్తే 2025-26లో విద్యార్థులు మధ్యలోనే చదువు మానేసే పరిస్థితి గణనీయంగా తగ్గింది.



**డ్రాప్‌అవుట్ రేటులో స్పష్టమైన తగ్గుదల**

ప్రిపరేటరీ స్థాయిలో 2024-25లో 2.3 శాతంగా ఉన్న డ్రాప్‌అవుట్ రేటు 2025-26లో 1.8 శాతానికి తగ్గింది. సెకండరీ స్థాయిలో ఇది 8.2 శాతం నుంచి 7 శాతానికి పడిపోయింది. అన్ని స్థాయిల్లోనూ ఈ తగ్గుదల కనిపించడం విద్యార్థులను చదువులో కొనసాగించే ప్రభుత్వ చర్యలు ఫలిస్తున్నాయని విద్యాశాఖ పేర్కొంది.

**కొనసాగింపు రేటు మెరుగుదల**

మిడిల్ స్థాయిలో విద్యార్థుల రిటెన్షన్ రేటు 82.8 శాతం నుంచి 83.7 శాతానికి పెరిగింది. సెకండరీ స్థాయిలో ఇది 47.2 శాతం నుంచి 51.9 శాతానికి చేరింది. అయితే ఫౌండేషన్, ప్రిపరేటరీ స్థాయిల్లో మాత్రం స్వల్ప తగ్గుదల నమోదైంది. అయినప్పటికీ గత మూడేళ్లలో నమోదైన పురోగతి కొనసాగుతోందని నివేదిక పేర్కొంది.

**సెకండరీ పాఠశాలల పెరుగుదలతో ప్రయోజనం**

దేశవ్యాప్తంగా సెకండరీ విద్య అందించే పాఠశాలల సంఖ్య పెరగడం వల్ల విద్యార్థులకు చదువు అందుబాటులోకి రావడంతో పాటు మధ్యలోనే చదువు మానేయకుండా కొనసాగించే అవకాశం పెరిగిందని విద్యాశాఖ తెలిపింది. ఇదే రిటెన్షన్ రేటు మెరుగుపడటానికి ప్రధాన కారణంగా పేర్కొంది. సెకండరీ స్థాయిలో గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో (+జు=) కూడా గణనీయంగా పెరిగింది. 2024-25లో 68.5 శాతంగా ఉన్న ఈ నిష్పత్తి 2025-26లో 71.7 శాతానికి చేరింది. దీంతో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నత తరగతుల్లో చేరుతున్నట్లు స్పష్టమవుతోంది.

**1.02 కోట్లకు చేరిన ఉపాధ్యాయుల సంఖ్య**

విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా పాఠశాల ఉపాధ్యాయుల సంఖ్య తొలిసారిగా 1.02 కోట్లను దాటింది. 2022-23తో పోలిస్తే 2025-26లో ఉపాధ్యాయుల సంఖ్య 8.3 శాతం పెరిగినట్లు నివేదిక వెల్లడించింది. ఉపాధ్యాయుల పెరుగుదలతో విద్యార్థి-ఉపాధ్యాయ నిష్పత్తి మెరుగుపడటంతో పాటు ప్రాంతాల మధ్య ఉన్న కొరతను తగ్గించడంలో ఇది ఉపయోగపడుతుందని కేంద్ర విద్యాశాఖ తెలిపింది.

**పాఠశాల విద్య పనితీరు సూచీలో చండీగఢ్ అగ్రస్థానం**

ఇక కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన పర్‌ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ 2025-26 ప్రకారం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరులో చండీగఢ్ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చింది. చండీగఢ్ ఒక్కటే 'ఉత్తమ్-3' గ్రేడ్ సాధించింది. పంజాబ్, కేరళ, దిల్లీతో పాటు దాద్రా నగర్ హవేలీ-దమన్ అండ్ డయ్యూ కేంద్ర పాలిత ప్రాంతం తదుపరి స్థాయిలో నిలిచాయి. అయితే ఏ రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతం కూడా అత్యున్నత 'ఉత్కర్ష్', 'ఉత్తమ్-1', 'ఉత్తమ్-2' గ్రేడ్లను అందుకోలేకపోయింది.

**జిల్లాల పనితీరులోనూ పురోగతి**


జిల్లాల వారీగా పరిశీలించినప్పటికీ అత్యున్నత 'ఉత్కర్ష్' గ్రేడ్ ఏ జిల్లాకూ దక్కలేదు. అయితే ఒక జిల్లా 'ఉత్తమ్-1', 19 జిల్లాలు 'ఉత్తమ్-2' గ్రేడ్ సాధించాయి. గత ఏడాదితో పోలిస్తే మంచి గ్రేడ్ సాధించిన జిల్లాల సంఖ్య పెరిగినట్లు నివేదిక తెలిపింది. మొత్తం 462 జిల్లాలు తమ పనితీరును మెరుగుపరుచుకోగా, వాటిలో 50 జిల్లాలు ఒక గ్రేడ్ నుంచి మరో మెరుగైన గ్రేడ్‌కు చేరుకున్నాయి. ఉత్తమ్-2 గ్రేడ్ సాధించిన జిల్లాల్లో ఢిల్లీ నుంచి నాలుగు, పంజాబ్ నుంచి ఏడు, కేరళ నుంచి మూడు, మహారాష్ట్ర నుంచి రెండు జిల్లాలు ఉన్నాయి. చండీగఢ్, దయ్యూ, హిమాచల్ ప్రదేశ్‌లోని హమీర్‌పూర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాయి.

**70 సూచికల ఆధారంగా అంచనా**

పెర్ఫామెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో విద్యా ఫలితాలు, పాఠశాలలకు చేరువ, మౌలిక వసతులు, సమాన అవకాశాలు, పరిపాలన, ఉపాధ్యాయుల శిక్షణ వంటి ఆరు ప్రధాన విభాగాల్లోని 70 సూచికల ఆధారంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల పనితీరును అంచనా వేశారు. జిల్లాల స్థాయిలో కూడా ఇదే తరహా ప్రమాణాలతో మూల్యాంకనం చేపట్టారు. ఏదేమైనా 2025-26 విద్యా సంవత్సరంలో డ్రాప్‌అవుట్ రేటు తగ్గడం, సెకండరీ స్థాయిలో చేరికలు పెరగడం, ఉపాధ్యాయుల సంఖ్య పెరగడం వంటి అంశాలు దేశ విద్యా రంగంలో సానుకూల మార్పులకు సంకేతాలుగా కేంద్ర విద్యాశాఖ నివేదిక పేర్కొంది.

# ముఖ్యమంత్రి పర్యటనలను మేము నియంత్రించాలా?

కరూర్ తొక్కిసలాటపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని డీఎంకే వేసిన పిటిషన్?పై మంగళవారం సుప్రీంకోర్టు తీవ్రవ్యాఖ్యలు చేసింది. 'సీఎం పర్యటనలను మేము నియంత్రించాలా?' అని ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశపౌరులందరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, దానిపై ఆంక్షలు విధించాలా? అంటూ ప్రశ్నించింది. సీఎం విజయ్? జులై 10న కరూర్ పర్యటనకు వెళ్లనున్నారు. తొక్కిసలాట సమయంలో మరణించిన వారి కుటుంబాలతో మాట్లాడనున్నారు. ఈ నేపథ్యంలోనే, సీఎం విజయ్?, మంత్రి అధవ్? అర్జున సహా ఇతర నిందితులు బహిరంగ ప్రకటనలు చేయకుండా నిరోధించాలని, బాధిత కుటుంబాలతో వారు జరిపే చర్చలను కూడా నియంత్రించాలని కోరుతూ డీఎంకే సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. అయితే ఈ పిటిషన్‌ను విచారించేందుకు జస్టిస్ కెవి విశ్వనాథన్, జస్టిస్ అలోక్‌ల ద్విసభ్య ధర్మాసనం నిరాకరించింది. దీనితో పిటిషనర్ తరఫు న్యాయవాది దీనిని ఉపసంహరించుకోవడానికి అనుమతి కోరారు. అందుకు ధర్మాసనం అంగీకరించింది. అయితే చట్టప్రకారం అందుబాటులో ఉన్న ఇతర మార్గాలను ఆశ్రయించే స్వేచ్ఛను పిటిషనర్?కు కల్పించింది. గతేడాది కరూర్? తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐ విచారణకు ఆదేశించింది. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో జులై 10న సీఎం విజయ్ కరూర్ తొక్కిసలాట మరణించిన వారి కుటుంబాలకు పరిహారం (ఎక్స్‌గ్రేషియా), కారుణ్య నియామక పత్రాలను పంపిణీ చేయాలని తలపెట్టారు. ఈ నేపథ్యంలోనే డీఎంకే ఈ అత్యవసర పిటిషన్?ను దాఖలు చేయడం గమనార్హం.



**కోర్టులో జరిగిన వాదోపవాదాలు**

డీఎంకే తరఫున సీనియర్ అడ్వకేట్ రంజిత్ కుమార్ తన వాదనలు వినిపించారు. తమిళనాడు మంత్రులు బహిరంగ ప్రకటనలు చేస్తూ, కరూర్ తొక్కిసలాట కేసుపై ఒక ప్రత్యేకమైన కథనాన్ని సృష్టిస్తున్నారు. ఇది ఈ కేసును సీబీఐకు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉల్లంఘించడమే అవుతుందని అన్నారు. ఈ వాదనపై జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ, "ముఖ్యమంత్రి పర్యటనలను సుప్రీంకోర్టు నియంత్రించాలని, ఆయన రూట్ మ్యాప్‌ను న్యాయస్థానం ఖరారు చేయాలని మీరు కోరుకుంటున్నారా" అని ప్రశ్నించారు. దీనికి రంజిత్ కుమార్ వివరణ ఇస్తూ, తాము బాధితులకు పరిహారం అందించడాన్ని వ్యతిరేకించడం లేదని, అయితే సీఎం, ఇతర మంత్రులు కేసు మెరిట్స్‌పై వ్యాఖ్యలు చేయకుండా నిలువరించాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు.

దీనిపై జస్టిస్ విశ్వనాథన్ స్పందిస్తూ, "అంటే వాక్ స్వాతంత్ర్యంపై మేము స్టే ఇవ్వాలని మీరు కోరుతున్నారా? వారి మాటలకు మీ మాటలతోనే సమాధానం ఇవ్వండి. సీబీఐ విచారణకు ఆదేశించిన కేసులో, ఒక రాజకీయ ప్రత్యర్థిని చేర్చి, ఒకదాని తర్వాత ఒకటిగా ఆదేశాలు జారీ చేయడానికి సుప్రీంకోర్టు ఎలా అనుమతిస్తుంది?"? అని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్?గ్రేషియా, కారుణ్య నియామక ఉత్తర్వులు అందించడం వల్ల విచారణ ఎలా ప్రభావితం అవుతుంది? అని న్యాయమూర్తి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "మీరు బాగా ఆలోచించే ఈ పిటిషన్?ను వేశారా?" అని సీనియర్? అడ్వకేట్? రంజిత్ కుమార్?ను జస్టిస్? విశ్వనాథన్ ప్రశ్నించారు.

దీనికి రంజిత్ కుమార్ సమాధానమిస్తూ, విజయ్? ఈ కేసులో డ్యూయెల్ రోల్ పోషిస్తున్నారని అన్నారు. ఒక వైపు ఈ కేసులో నంబర్?-1 నిందితుడిగా ఉన్న విజయ్?, మరోవైపు ముఖ్యమంత్రిగా ఉండి బాధితులకు పరిహారం అందించడానికి సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. వెంటనే జస్టిస్ విశ్వనాథన్ ఆ వాదనలను అడ్డుకున్నారు. ఎఫ్ఐఆర్‌లోని నిందితుల పేర్లలో విజయ్ పేరు లేదని స్పష్టం చేశారు. "ఎవరు నంబర్ వన్ నిందితుడు మీ పిటిషన్‌లో కానీ, గత ప్రభుత్వం నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో గానీ విజయ్?ను నిందితుడిగా పేర్కొనలేదు. దయచేసి మీరు చెబుతున్న వివరాలను సరిచూసుకోండి" అని సూచించారు.

మరోవైపు రెస్పాండెంట్స్ (విజయ్ తరఫు న్యాయవాది) తరఫు సీనియర్ అడ్వకేట్ నీరజ్ కిషన్ కౌల్ మాట్లాడుతూ, కరూర్ తొక్కిసలాట కేసులో సీఎం విజయ్ నిందితుడు కాదని పేర్కొన్నారు. ఇది విన్న జస్టిస్ విశ్వనాథన్ డీఎంకే తరఫు న్యాయవాదితో మాట్లాడుతూ, "ఈ కేసులో నిందితులుగా ఉన్న కొందరు మంత్రులు మాత్రమే, ముఖ్యమంత్రి కాదు. మీరు కోర్టును రాజకీయ పోరాట వేదికగా ఎందుకు మారుస్తున్నారు? ఈ పిటిషన్?ను విచారణ చేయడానికి మేము సిద్ధంగా లేము. అందుకే పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచిస్తున్నాం" అని అన్నారు.

దీనితో సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన జస్టిస్ (రిటైర్డ్) అజయ్ రస్తోగి నేతృత్వంలోని కమిటీ ముందు ఈ విషయాన్ని లేవనెత్తే అవకాశం ఇవ్వాలని రంజిత్ కుమార్ కోరారు. అలాగే కేసుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జునపై కోర్టు ధిక్కారణ పిటిషన్? దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ వాదనలు అన్నీ విన్న ధర్మాసన డీఎంకే పిటిషన్?ను కొట్టివేసింది.

## చాట్‌జీపీటీలో అంతరాయం..

## ఆగిపోయిన ఇమేజ్ జనరేషన్ సేవలు


ప్రముఖ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేదిక చాట్‌జీపీటీలో ఇమేజ్ జనరేషన్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా అంతరాయం ఏర్పడింది. మంగళవారం వినియోగదారులు ప్రాంప్ట్లు నమోదు చేసినప్పటికీ, ఇమేజ్‌లు జనరేట్ కాకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమస్యను గుర్తించామని, దీనిని పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపడుతున్నామని మాతృసంస్థ ఓపెన్‌ఏఐ వెల్లడించింది. ఉదయం నుంచి చాట్‌జీపీటీ ఇమేజ్ జనరేషన్ విభాగంలో అధిక సంఖ్యలో సాంకేతిక లోపాలు తలెత్తినట్లు గుర్తించారు. వెంటనే అప్రమత్తమైన ఇంజినీర్లు సమస్యను చక్కదిద్దే ప్రక్రియను ప్రారంభించారు. ఈ అంతరాయం డాల్-ఈ ఆధారిత ఇమేజ్ క్రియేషన్ టూల్స్‌పై ప్రభావం చూపిందని, పరిష్కారానికి అవసరమైన చర్యలను తీసుకుంటున్నామని పేర్కొంది. కస్టమ్స్ జీపీటీ, చాట్‌జీపీటీ, ఫెడ్ రాంబ్ కోడెక్స్, ఇమేజ్ జనరేషన్, వర్క్ స్పేస్ అనలటిక్స్, కన్వర్సేషన్ సెర్చ్ వంటి సేవల్లో కూడా సమస్య వచ్చిందని కంపెనీ తెలిపింది. యూజర్ల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపింది. దీనిపై తమ బృందం పని చేస్తోందని పేర్కొంది. ఇప్పటికే చాట్ జీపీటీ సేవలను పునరుద్ధరించామని తెలిపింది. మిగిలిన సేవలను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కంపెనీ వెల్లడించింది. ఈ సాంకేతిక సమస్యపై డౌన్‌డిటెక్టర్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వినియోగదారుల నుంచి భారీగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క భారతదేశంలోనే వందకు పైగా ఫిర్యాదులు నమోదైనట్లు సమాచారం. ఉచిత మరియు ప్రీమియం పెయిడ్ యూజర్లు అందరూ ఈ సమస్యను ఎదుర్కొన్నారు.

## ఒక్క కారు పాడైందని నిరూపించండి



దేశంలో 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ (ఈ20) వినియోగం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయనే ఆరోపణలను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా ఖండించారు. ఈ20 పెట్రోల్ కారణంగా కనీసం ఒక్క కారు పాడైందని నిరూపించాలని ఆయన విమర్శకులకు సవాల్ విసిరారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ఈ ప్రచారాన్ని ఆయన "పెయిడ్ క్యాంపెయిన్"గా అభివర్ణించారు. ఇంధన దిగుమతుల కోసం దేశం ఏటా రూ. 22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోందని, ఇథనాల్ ఉత్పత్తి ద్వారా రైతులకు రూ. 45,000 కోట్ల అదనపు ఆదాయం లభిస్తోందని ఆయన వివరించారు. ఇంధన దిగుమతులను తగ్గించుకుంటూ, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రభుత్వం ఇథనాల్ మిశ్రమ పెట్రోల్ వాడకాన్ని వేగవంతం చేస్తోంది. నిర్దేశించుకున్న గడువు కంటే ముందే, 2026 ఏప్రిల్ నాటికి జు20 లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చెరకు పిప్పి, నూకలు, మొక్కజొన్నల నుంచి ఇథనాల్‌ను ఉత్పత్తి చేస్తున్నారు. అయితే, ఈ మిశ్రమ పెట్రోల్ వాడకం వల్ల మైలేజీ తగ్గుతోందని, పాత వాహనాల ఇంజిన్లపై ఇది దీర్ఘకాలిక ప్రభావం చూపుతుందని సోషల్ మీడియా వేదికగా కొందరు వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం, వాహన తయారీ సంస్థలు ముక్తకంఠంతో తోసిపుచ్చుతున్నాయి. ఇథనాల్ కలపడం వల్ల మైలేజీలో 2 నుంచి 5 శాతం వరకు స్వల్ప తగ్గుదల ఉండవచ్చని, అంతకు మించి ఇంజిన్‌కు ఎలాంటి ప్రమాదం ఉండదని పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరి గతంలోనే స్పష్టం చేశారు. మారుతి సుజుకి, టయోటా, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ సంస్థలు సైతం జు20 వినియోగానికి మద్దతు తెలిపాయి. లక్షలాది పాత వాహనాలకు సర్వీసింగ్ నిర్వహించినా, ఇథనాల్ వల్ల తలెత్తిన సమస్యలు ఏవీ గుర్తించలేదని మారుతి సుజుకి వెల్లడించింది. కల్తీ ఇంధనం వల్ల పాడైన కారును చూపిస్తూ, అది జు20 ప్రభావమేనని ప్రచారం చేస్తున్న ఒక వైరల్ వీడియోను టయోటా సంస్థ ఇప్పటికే ఖండించింది.

## ఇండోనేషియాకు బ్రహ్మోస్ క్షిపణులు




రక్షణ రంగ ఎగుమతుల్లో భారత్ మరో కీలక మైలురాయిని అధిగమించింది. ఇండోనేషియాకు సుమారు 200 మిలియన్ డాలర్ల (రూ.1,900 కోట్లు) విలువైన రెండు బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్యాటరీలను సరఫరా చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. మంగళవారం ఇరు దేశాల మధ్య జరిగిన పలు కీలక రక్షణ ఒప్పందాల్లో భాగంగా ఈ డీల్ ఖరారైంది. ఈ ఒప్పందంతో బ్రహ్మోస్ క్షిపణులను కొనుగోలు చేసిన మూడో విదేశీ కస్టమర్‌గా ఇండోనేషియా నిలిచింది. ఇప్పటికే 2022లో ఫిలిప్పీన్స్ మూడు బ్యాటరీల కోసం ఒప్పందం చేసుకోగా, ఈ ఏడాదే వియత్నాం కూడా బ్రహ్మోస్ కొనుగోలుకు అంగీకరించింది. తాజా ఒప్పందంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ తన రక్షణ భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. ఈ డీల్ కేవలం బ్రహ్మోస్ క్షిపణులకే పరిమితం కాలేదు. ఆస్త్రా ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి వ్యవస్థలు, కీలకమైన రక్షణ సాంకేతిక పరిజ్ఞానం బదిలీ, సముద్ర భద్రత వంటి అంశాలపై కూడా ఇరు దేశాలు అంగీకారానికి వచ్చాయి. గత ఏడాది నవంబర్‌లో జరిగిన ఇరు దేశాల రక్షణ మంత్రుల సమావేశంలోనే ఈ ఒప్పందాలపై చర్చలు మొదలయ్యాయి. భారత్‌కు చెందిన డీఆర్‌డీవో, రష్యాకు చెందిన ఎన్పీవో మషినోస్ట్రోయెనియా సంయుక్తంగా బ్రహ్మోస్ క్షిపణిని అభివృద్ధి చేశాయి. ఇది భారత త్రివిధ దళాల్లోనూ సేవలందిస్తోంది. భారత్ మరో అరడజను దేశాలతో బ్రహ్మోస్ అమ్మకాలపై చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. సాధారణంగా ఒక బ్రహ్మోస్ బ్యాటరీలో 4 లాంచర్లు ఉంటాయి. ఒక్కో లాంచర్ పై 3 రెడీ టు ఫైర్ బ్రహ్మోస్ క్షిపణులు ఉంటాయి. ఆ లెక్కన ఒక బ్యాటరీలో మొత్తం 12 క్షిపణులు ఉంటాయి. వీటిని కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే వేర్వేరు లక్ష్యాలపై ప్రయోగించవచ్చు.

## మెల్‌బోర్న్‌లో మోదీ మేనియా..



ప్రధాని నరేంద్ర మోదీ ఈ వారాంతంలో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జూలై 9న జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' ప్రవాస భారతీయ కార్యక్రమానికి రికార్డు స్థాయిలో జనం హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ పర్యటనపై ఆస్ట్రేలియాలోని భారత సమాజంలో విపరీతమైన ఉత్సాహం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాలోని భారత హైకమిషనర్ నగేష్ సింగ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన కీలక విషయాలు వెల్లడించారు. "ప్రధాని మోదీకి ఇక్కడ విపరీతమైన ఆదరణ ఉంది. మార్వెల్ ఎరీనాలో జరిగే ఈవెంట్‌కు 25,000 నుంచి 30,000 మంది హాజరవుతారని భావిస్తున్నాం. కానీ డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది. ఆస్ట్రేలియాలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రజలు తరలివస్తున్నారు. పరిమిత స్థలం కారణంగా చాలా మందికి అవకాశం కల్పించలేకపోయాం" అని ఆయన వివరించారు. కొన్నేళ్ల క్రితం సిడ్నీలో జరిగిన ఇలాంటి కార్యక్రమంలో నాటి ఆస్ట్రేలియా ప్రధాని అల్బనీస్, మోదీని 'ది బాస్' అని సంబోధించిన విషయాన్ని నగేష్ సింగ్ గుర్తుచేశారు. ఈసారి మెల్‌బోర్న్ ఈవెంట్ అంతకుమించి విజయవంతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోదీతో పాటు ఆస్ట్రేలియా ప్రధాని కూడా ప్రసంగిస్తారని తెలిపారు. భారత్-ఆస్ట్రేలియా సంబంధాలు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ వంటి విలువలపై ఆధారపడ్డవని, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్‌ను ఇరు దేశాలు కోరుకుంటున్నాయని సింగ్ అన్నారు. పర్యటనలో భాగంగా ఇరు దేశాల ప్రధానులు వార్షిక సదస్సులో పాల్గొంటారు. అదేవిధంగా, క్రికెట్‌ను దాటి ఇతర క్రీడల్లోనూ సహకారాన్ని విస్తరించాలని రెండు దేశాలు భావిస్తున్నట్లు తెలిపారు. క్రీడా విజ్ఞానం, సాంకేతికత, నిర్వహణ వంటి అంశాల్లో పరస్పరం సహకరించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. భారత్-ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాలు చాలా బలంగా ఉన్నాయని, దానిని 'క్వాడ్' కూటమితో పోల్చడం సరికాదని నగేష్ సింగ్ స్పష్టం చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత వంటి రంగాల్లో ద్వైపాక్షిక సహకారం గణనీయంగా పెరుగుతోందని, క్వాడ్ అనేది నాలుగు దేశాలతో కూడిన ప్రత్యేక ఏర్పాటు అని ఆయన వివరించారు.

## సంపాదకీయం


# అప్పుల ఊబి!

ఏ దేశమైనా ఆర్థికంగా పరిపక్వం చెందాలంటే ఆ దేశ పౌరులకు డబ్బు గురించిన కనీస అవగాహన తప్పనిసరి. ఖర్చు-ఆదాయాల మధ్య సమతూకం పాటించడం, భవిష్యత్తు కోసం పొదుపు చేయడం, రిస్కులను అంచనా వేసుకుని మదుపు చేయడం, అప్పు ఎప్పుడు అవసరమో ఎప్పుడు అనవసరమో గుర్తించడం- ఇలాంటి ప్రాథమిక నైపుణ్యాలు లేని జనాభా గల దేశం ఎంత వేగంగా అభివృద్ధి చెందినా అది పైపైన మెరుగే తప్ప లోతైన స్థిరత్వం కాదు! దురదృష్టవశాత్తూ, ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా చెప్పుకుంటున్న భారత్‌లో ఈ మౌలిక అంశంలోనే పెద్ద లోటు కనిపిస్తోంది. జాతీయ ఆర్థిక విద్యా కేంద్రం (ఎన్‌సీఎఫ్ఈ) తాజా సర్వే ప్రకారం, దేశంలో కేవలం 27శాతం మందికే ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత ఉంది. ఇందులోనూ పట్టణ ప్రాంతాల్లో 33 శాతం మేర ఈ చైతన్యం కనిపిస్తే, గ్రామీణ ప్రాంతాల్లో అది 24 శాతానికే పరిమితమైంది. గోవా వంటి రాష్ట్రాలు అగ్రస్థానంలో నిలుస్తుండగా, ఛత్తీస్‌గఢ్ వంటివి అట్టడుగున ఉండటం ప్రాంతాల మధ్య అంతరాన్ని స్పష్టం చేస్తోంది. మహిళలు, గ్రామీణులు, తక్కువ ఆదాయ వర్గాలు ఈ లెక్కల్లో మరింత వెనకబడి ఉండటం సమస్య తీవ్రతను తేటతెల్లం చేస్తోంది. జీ20 దేశాల సగటుతో పోలిస్తే భారత్ ఆర్థిక పరిజ్ఞాన స్కోరు (3.7) తక్కువగా (సగటు 4.3) ఉండగా, ఆర్థిక దృక్పథం స్కోరు (2.6) కూడా సగటు (3.0) కన్నా వెనకబడి ఉంది. ఆసక్తికరంగా, ఆర్థిక ప్రవర్తన స్కోరులో మాత్రం భారత్ (5.6) సగటును (5.4) మించి నిలవడం- ప్రజల్లో పొదుపు తత్త్వం లేదని కాదు, దాన్ని సరైన జ్ఞానంతో మలచుకోలేకపోతున్నారని అర్థం. అంటే, ఇది ప్రజల తెలివి తక్కువ తనం కాదు, తెలియజెప్పే వ్యవస్థ లేదన్న మాట!

ఈ వెనుకబాటుతనానికి కారణాలను నిశితంగా పరిశీలిస్తే, మూడు ప్రధాన అంశాలు కనిపిస్తాయి. మొదటిది- మన విద్యా వ్యవస్థలో ఆర్థిక విషయాలకు చోటే లేకపోవడం. గణితం, సైన్సు, చరిత్రలను నేర్పే పాఠశాలలు వడ్డీ రేట్లు ఎలా లెక్కించాలో, క్రెడిట్ స్కోరు ఎలా పనిచేస్తుందో, పెట్టుబడి రిస్కులను ఎలా బేరీజు వేసుకోవాలో నేర్పించవు. ఫలితంగా, యువత కళాశాల విద్య పూర్తయ్యేసరికి ఉద్యోగం సంపాదించడం మాత్రమే నేర్చుకుంటారు తప్ప, ఆ సంపాదనను ఎలా నిర్వహించాలో తెలియకుండానే బయటికొస్తారు. రెండోది- వినిమయ సంస్కృతి శరవేగంగా విస్తరించడం. దేశంలో 37 కోట్లకు పైగావున్న జెన్‌జీ యువత గత ఏడాది దాదాపు 93వేల కోట్ల డాలర్ల మేర ఖర్చు చేసినట్లు అంచనా. మొత్తం దేశీయ వినియోగ వ్యయంలో ఇది 43 శాతం వాటా. సామాజిక మాధ్యమాల ప్రభావంతో హోదా ప్రదర్శన, తక్షణ సంతృప్తి కోసం అవసరానికి మించిన ఖర్చులు పెరిగిపోయాయి. మూడోది, అత్యంత కీలకమైనది- సులభతర రుణాల వెల్లువ. ఈఎంఐలు, బై నౌ పే లేటర్ సదుపాయాలు, క్రెడిట్ కార్డులు, క్షణాల్లో మంజూరయ్యే లోన్ యాప్‌లు- వీటి వెనకున్న చక్రవడ్డీ లెక్కలు, దాచిన రుసుములు, ఆలస్య చెల్లింపు జరిమానాల గురించి తెలియకుండానే లక్షలాది మంది వాటి వలయంలో చిక్కుకుంటున్నారు. 2021-25 మధ్య భారతీయుల క్రెడిట్ కార్డు బకాయిలు 2.2 రెట్లు పెరిగి రూ.3 లక్షల కోట్లకు చేరడం, రుణగ్రహీతల తలసరి అప్పు రెండేళ్లలోనే 23శాతం అధికమై రూ.4.8 లక్షలకు చేరుకోవడం ఈ ధోరణికి అద్దం పడుతున్నాయి. అప్పులు తీర్చలేక సతమతమవుతున్న వారి శాతం ప్రపంచ సగటు 32శాతం అయితే, భారత్‌లో అది ఏకంగా 51శాతంగా ఉండటం విస్తుగొలిపే వాస్తవం. ఆర్థిక సేవలు అందరికీ చేరువయ్యాయేమోగానీ, వాటిని వినియోగించుకునే విచక్షణ మాత్రం చేరువ కాలేదన్నది స్పష్టం! ఫలితంగా, గ్రామీణ కుటుంబాల్లో రుణభారం గత ఏడేళ్లలో 35శాతం నుంచి 46శాతానికి చేరింది. కుటుంబాల ఆస్తులు 48శాతం వృద్ధి చెందితే, వాటిపై అప్పుల భారం మాత్రం 102శాతం మేర ఇనుమడించడం- సంపదకన్నా రుణం వేగంగా పెరుగుతున్న ప్రమాదకర ధోరణికి నిదర్శనం. ఇది కేవలం వ్యక్తిగత కుటుంబాల సమస్యగా మిగలదు. చివరికి బ్యాంకింగ్ వ్యవస్థ స్థిరత్వాన్నే ప్రశ్నార్థకం చేసే స్థాయికి చేరే ప్రమాదం లేకపోలేదు.

ఈ సంక్షోభానికి పరిష్కారం ఎక్కడో దూరంలో లేదు, ప్రపంచ దేశాల అనుభవాల్లోనే ఉంది. బ్రెజిల్‌లో జాతీయ పాఠ్య ప్రణాళికలో ఆర్థిక విద్యను తప్పనిసరి అంశంగా చేర్చారు. కేంద్ర బ్యాంకు, విద్యావేత్తలు కలిసి రూపొందించిన 'అప్రెండర్ వేలర్' కార్యక్రమం ద్వారా విద్యార్థులకు వేతనం, రుణం, బడ్జెట్‌వంటి భావనలను తరగతి గదిలోనే పరిచయం చేస్తున్నారు. అక్కడి విద్యార్థుల్లో అధిక శాతం మంది గత ఏడాది కాలంలో పాఠశాలలోనే ఇలాంటి అంశాలు నేర్చుకున్నట్లు అంతర్జాతీయ సర్వేలు వెల్లడించాయి. ఆస్ట్రేలియా కూడా జాతీయ పాఠ్యప్రణాళికలో వినియోగదారు, ఆర్థిక అక్షరాస్యతను ప్రధాన స్రవంతి సబ్జెక్టుల్లో భాగం చేసింది. సమస్య పరిష్కారాన్ని, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని, బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనను విద్యార్థి దశనుంచే వారికి అలవాటు చేయడం ఈ దేశాల ప్రధాన లక్ష్యం. అయితే, కేవలం పాఠ్యప్రణాళికలో చేర్చడంతోనే సరిపోదని, ఉపాధ్యాయులకు తగిన శిక్షణ ఇవ్వడం, తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయడం అవసరమని ఆయా దేశాల అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. భారత్‌లో సైతం జాతీయ ఆర్థిక విద్యా వ్యూహం (2020-25) పేరిట కేంద్రం ఒక విధానాన్ని రూపొందించినా, అది ఇంకా పాఠశాల స్థాయిలో తప్పనిసరి పాఠ్యాంశంగా మారలేదు. కళాశాలల్లో ఆర్థిక నిర్వహణ, పన్నుల ప్రాథమికాంశాలు, పెట్టుబడి సూత్రాలు వంటివి ఒక ప్రత్యేక సబ్జెక్టుగా బోధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బ్యాంకులు, నియంత్రణ సంస్థలు కూడా కేవలం ప్రచార కార్యక్రమాలకే పరిమితం కాకుండా, గ్రామస్థాయిలో నిరంతర అవగాహన శిబిరాలు నిర్వహించాలి. డిజిటల్ రుణ యాప్‌లపై కఠిన నియంత్రణ, క్రెడిట్ స్కోరు వ్యవస్థపై ప్రజల్లో అవగాహన పెంచడం, పొదుపు-మదుపు అలవాట్లను ప్రోత్సహించే పన్ను ప్రోత్సాహకాలు- ఇలాంటి బహుముఖ వ్యూహాలతోనే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. యువత చేతిలో డబ్బు ఉంది. ఖర్చు చేసే ఉత్సాహమూ ఉంది. కానీ దాన్ని సరైన దిశలో మళ్లించే జ్ఞానం లోపించింది! ఆ లోటును పూడ్చకుండా వదిలేస్తే, ఆర్థిక వృద్ధి రేటు ఎంత గొప్పగా కనిపించినా, పౌరుల జేబుల్లో మిగిలేది రుణభారమే తప్ప నిజమైన శ్రేయస్సు కాదని గుర్తించాలి. భావితరాలకు బాధ్యతాయుతమైన ఆర్థిక దృక్పథాన్ని అందించడమే నిజమైన అభివృద్ధికి పునాది!!

## పనికొచ్చే పలుకు



# నియంత్రణలో లేనివాటిని.. వదిలేద్దాం..!!

"మీ నియంత్రణలో లేని విషయాలనుంచి చేతులు తీసేయండి. మీరు మార్చగలిగే వాటిపైనే దృష్టి పెట్టండి. మీరు నియంత్రించగలిగేది కేవలం మిమ్మల్ని మాత్రమే"

ప్రపంచ ప్రఖ్యాత పాప్ బ్యాండ్ 'బీటీఎస్' సభ్యుడు సుగా (మిన్ యూన్-గి) చెప్తోన్న పనికొచ్చే మాటిది. ఈ మాట సోషల్ మీడియాలో, మోటివేషనల్ గ్రూపుల్లో మార్మోగుతూనే ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బీటీఎస్ అభిమానులకే కాకుండా, నిరాశలో ఉన్న ఎంతోమందికి ఈ వ్యాఖ్యలు ఒక దిక్సూచి.

పైకి చూడటానికి ఈ సందేశం చాలా సాధారణంగా అనిపించొచ్చు. కానీ, దీని వెనుక ఎంతో లోతైన అర్థముంది. మన ప్రమేయం లేకుండా జరిగే పరిస్థితులపై శక్తినంతా వృథా చేయడం కంటే, మనం తీసుకోగల నిర్ణయాలు, మార్చుకోగల వైఖరిపైనే దృష్టి పెట్టాలని సుగా సూచన. రాజకీయ అస్థిరత, ఆర్థిక అనిశ్చితి, నిరంతర డిజిటల్ పరధ్యానంతో కూడిన ఈ కాలంలో, ఆందోళనలను, నిరాశను అధిగమించడానికి ఈ తత్వం ఒక ఆచరణాత్మక మార్గం చూపుతుంది. ఈ మాటలు చెప్పిన వ్యక్తి సాధారణ జీవితం నుంచి అసాధారణ శిఖరాలకు చేరడం వల్లే దీనికి అంతటి ఆదరణ లభించింది.

విజయాల గురించి కేవలం ఉపన్యాసాలిచ్చే ఇతర ప్రముఖులలా కాకుండా, సుగా తన సొంత అనుభవాలనుంచే ఈ జీవిత తత్వాన్ని అలవర్చుకున్నారు. బీటీఎస్ బ్యాండ్ సభ్యుడిగా, అలాగే 'అగస్ట్ డి' అనే పేరుతో సోలో ఆర్టిస్ట్‌గా ఆయన అందించిన పాటల్లో మానసిక ఆరోగ్యం, ఆత్మసందేహం, ఆశయాలు, స్వీకరణవంటి అంశాలు స్పష్టంగా కనిపిస్తాయి. పరిస్థితులు ఎప్పుడూ మన చేతుల్లో ఉండకపోవచ్చు, కానీ వాటికి మనం ఎలా స్పందిస్తామనేదే మన చేతుల్లో ఉంటుందని ఆయన తన ప్రయాణం ద్వారా నిరూపించారు.

ఉద్యోగంలో విజయం, సమాజంలో గుర్తింపు, ఆర్థిక భద్రత వంటి ఫలితాల గురించి ఆలోచిస్తూ చాలామంది వర్తమానాన్ని కోల్పోతుంటారు. అయితే, ఫలితంకంటే మనం పెట్టే శ్రమ, మన వ్యక్తిగత ఎదుగుదల, ప్రస్తుత క్షణంలో మనకున్న అవకాశాలపైనే దృష్టి పెట్టాలని సుగా సలహా ఇస్తున్నారు.

ఈ సూత్రాన్ని ఎలా అన్వయించుకోవాలి?

ఈ తత్వాన్ని మన దైనందిన జీవితంలో చాలా సులభంగా అన్వయించుకోవచ్చు. ఉద్యోగ మార్కెట్ బాగోలేదని ఆందోళన చెందే అభ్యర్థి, మార్కెట్‌ను మార్చలేడు. కానీ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడంపై దృష్టి పెట్టగలడు. అలాగే, పరీక్ష ఫలితాల గురించి భయపడే విద్యార్థి, ఫలితాన్ని మార్చలేడు. కానీ పరీక్షకు సిద్ధమయ్యే విధానాన్ని మార్చుకోగలడు. వ్యక్తిగత జీవితంలో ఊహించని నష్టాలు ఎదురైనప్పుడు, గతాన్ని మార్చడం ఎవరికీ సాధ్యం కాదు. కానీ ఆ కష్టంనుంచి కోలుకుని ముందుకు ఎలా సాగాలో నిర్ణయించుకోవచ్చు. ఇక్కడ నియంత్రణను వదిలేయడం అంటే బాధ్యతారాహిత్యంగా ఉండటం కాదు. మన పరిమితులను గుర్తించి, ఎక్కడ శ్రమిస్తే సరైన ఫలితం వస్తుందో అక్కడ మాత్రమే మన శక్తిని కేటాయించడం. తీవ్ర శారీరక గాయాలు, మానసిక ఒత్తిళ్లు, అంతర్జాతీయ స్టార్‌డమ్ తెచ్చిపెట్టిన బాధ్యతలను మోస్తూనే సుగా ఒక పర్ఫామర్‌గా, ప్రొడ్యూసర్‌గా, సాంగ్ రైటర్‌గా నిరంతరం తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటున్నారు. ఈ మాటలు కేవలం ఒక విజయానికో, సంతోషానికో గ్యారెంటీ ఇవ్వవు. జీవితంలో చాలా విషయాలు మన పరిధిలో లేకపోయినా, వాటికి మనమిచ్చే స్పందన మాత్రం పూర్తిగా మన చేతుల్లోనే ఉంటుందని గుర్తు చేస్తాయి.


# సంస్కరణలపై వెనుకంజ ఎందుకు?



సంస్కరణల విషయంలో భారత్ వ్యవహరిస్తున్న జాగ్రత్త ధోరణికి రెండు బలమైన కారణాలు. మొదటిది- పూర్తిగా విరిగిపోని దాన్ని బాగుచేయాలన్న తొందరపాటు తర్కబద్ధం కాదన్న వివేకం. రెండోది- లోతైన సంస్కరణలు లేకున్నా దేశం చాలావరకూ సవ్యంగానే సాగుతోందన్న వాస్తవం. మధ్య-ఆదాయ దేశాల సగటు వృద్ధి రేటు 4.1-4.4శాతం మధ్య ఉంటే, భారత్ మాత్రం స్థిరంగా 6-7శాతం శ్రేణిలో పరుగులు తీస్తోంది. ఇటీవలి అంచనాల ప్రకారం 2025-26లో దేశ వృద్ధి రేటు 7.6శాతంగా నమోదైంది. ప్రపంచంలోనే వేగవంతమైన ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ తన స్థానాన్ని నిలబెట్టుకుంది. అదే సమయంలో చైనా వృద్ధి రేటు 5శాతం నుంచి 4.4శాతానికి తగ్గుముఖం పట్టింది. అయినప్పటికీ, దేశీయంగా సంస్కరణల లేమిపై ఆందోళన రేకెత్తడానికి కారణం ఒక పోలిక పక్షపాతమే- రెండు దశాబ్దాల క్రితం చైనా రెండంకెల వృద్ధిని సాధించినప్పుడు మనమెందుకు సాధించలేకపోయామన్న అసమాన పోలిక. అయితే చైనా అప్పటి అధిక వృద్ధి ప్రపంచీకరణ శరవేగంగా విస్తరించిన కాలానికి, అమెరికా కమ్యూనిజాన్ని ఎదుర్కొనేందుకు అనుసరించిన భౌగోళిక రాజకీయ వ్యూహాలకు అనుకూలంగా జరిగిందన్న వాస్తవాన్ని విస్మరించడం సరికాదు. అమెరికా పెట్టుబడిదారీ విధానానికి కేంద్రమైన న్యూయార్క్ నగరమే నేడు చైనాకన్నా ఎక్కువ "సామ్యవాద" ధోరణులు ప్రదర్శించడం ఒక వ్యంగ్య వాస్తవం. దేశీయంగా అసంతృప్తి రెండు రూపాల్లో వ్యక్తమవుతోంది. వృద్ధి ద్వారా వచ్చిన ఆదాయాలను అవకాశాల అంతరాన్ని తగ్గించడానికి కాకుండా, జనాభాలో నాలుగోవంతున్న పేద, పేదకు దగ్గరగా ఉన్న వర్గాలను ఉచిత ఆహారం, నగదు బదిలీలు, రాయితీ సేవలతో ఓదార్చడానికి వినియోగిస్తున్నారన్నదే మొదటి అసంతృప్తి. వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లించే వారు కేవలం 8.2 కోట్ల మంది మాత్రమే ఉండటం- కొన్ని కుటుంబాల్లో ఒకటికి మించి పన్ను చెల్లింపుదారులున్నారని పరిగణనలోకి తీసుకున్నా- దేశంలోని 30 కోట్ల కుటుంబాల్లో మూడోవంతు కన్నా తక్కువ మందే పన్ను పరిధిలో ఉన్నారని స్పష్టం చేస్తోంది. ఏడాదికి రూ.4 లక్షల ఆదాయ పరిమితి పేద, పేదకు దగ్గరి వర్గాలను నిర్వచించే ఎగువ హద్దుగా మారితే, గ్రామీణ కుటుంబాలకు జీవనోపాధి కల్పించే వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఇటీవల ప్రకటించిన సగటు వేతనం రోజుకు రూ.327.4గా ఉంది. అంటే ఏడాదికి రెండు పనిచేసే వ్యక్తుల కుటుంబానికి సుమారు రూ.1.96 లక్షల "జీవించదగిన" ఆదాయం లభిస్తుందన్నమాట. అయితే అధికారిక రంగంలో ఉపాధి పొందుతున్నవారు కేవలం పది కోట్ల మంది, మొత్తం శ్రామిక శక్తిలో 12శాతమే. ఈ స్వల్ప స్థాయి ఔపచారిక ఉపాధి వ్యాప్తి అసంతృప్తికి కారణం. రాష్ట్రాల మధ్య ఆదాయ అసమానతలు తీవ్రంగా ఉండటంతో ఉత్తర, తూర్పు ప్రాంతాల నుంచి ఉద్యోగాలు అధికంగా ఉండే పశ్చిమ, దక్షిణాది రాష్ట్రాలకు వలసలు కొనసాగుతున్నాయి.

అయితే వృద్ధిని పరుగులు పెట్టించే "పెద్ద" సంస్కరణ ఏదైనా ఉందా అంటే, తక్షణం అమలు చేయగల సులభమైన సంస్కరణల జాబితా ఇప్పుడు దాదాపు ఖాళీగానే కనిపిస్తోంది. 1991నాటి సరళీకరణే చివరిసారి అలాంటి పెద్ద సంస్కరణ- అది వార్షిక వృద్ధి రేటుకు రెండు శాతం పాయింట్లను జోడించింది. ఇక మిగిలింది ప్రత్యేక ప్రయోజన వర్గాలను, పలుకుబడులను ఢీకొనే రాజకీయ మూల్యంతో కూడిన "లోతైన" సంస్కరణలే. రాబోయే రెండు శాతం పాయింట్ల అదనపు వృద్ధి రెండు వనరుల నుంచి రావచ్చు. మొదటిది- ఆర్థిక వ్యవస్థ మరింత లోతుగా డిజిటలీకరణ చెందడం. దిగువ-మధ్య ఆదాయ దేశంగా ఉంటూనే డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే అత్యంత చురుకైన అనుసరణదారుగా భారత్ నిలవడం, డిజిటల్ గుర్తింపు, ఖాతా అగ్రిగేటర్లు, రిస్క్ నిర్వహణతో కూడిన స్వదేశీ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్మించుకోవడం ఈ వ్యూహానికి సహజ బలం చేకూరుస్తున్నాయి. సంస్థల్లో కృత్రిమ మేధ వినియోగాన్ని లోతుగా విస్తరిస్తే, మధ్య వయస్కులైన ఐటీ ఉద్యోగులకు వ్యక్తిగత మూల్యం తప్పకపోయినా, మొత్తమ్మీద కొత్త ఉద్యోగాలు తొలగించే వాటికన్నా ఎక్కువగా సృష్టించవచ్చున్నది సాంకేతిక రంగ నిపుణుల అభిప్రాయం. ప్రస్తుతం డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో 80-100 లక్షలమంది ఉపాధి పొందుతుండగా, 2035 నాటికి అది 3 కోట్లకు చేరవచ్చు. అయినా అది శ్రామిక వయస్కుల జనాభాలో ఐదు శాతం కన్నా తక్కువే. అయితే దీని ప్రయోజనం వాస్తవ ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదకత, పోటీతత్వాన్ని, తద్వారా ఉపాధిని పెంచడంలో ఉంటుంది, అయితే ఈ ప్రభావం విస్తరించడానికి సమయం పడుతుంది. వ్యవసాయ సంస్కరణ ఇప్పటికీ పెద్ద ఖాళీగానే మిగిలిపోయింది. వ్యవసాయంలో కార్పొరేట్ యాజమాన్యం, తయారీ రంగం నుంచి పెరిగే శ్రామిక డిమాండ్- గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే మిగులు కార్మిక సరఫరాను ఒడిసిపట్టుకునే దీర్ఘకాలిక నిర్మాణాత్మక నిర్ణయాలను ఇంకా తీసుకోలేదు.

రాష్ట్ర ప్రభుత్వాల సార్వభౌమాధికారపు పట్టునుంచి పెద్ద నగరాలను విముక్తం చేయడం మనం వాయిదా వేస్తూ వస్తున్న మరో నిర్మాణాత్మక మార్పు. మొత్తం 23 కోట్ల జనాభా (దేశంలో ఏడో వంతు) కలిగిన సుమారు ఎనభై నగరాలు- పెద్ద మార్కెట్ పట్టణాలు, పట్టణ సముదాయాలు, తయారీ కేంద్రాలు లేదా పుణ్యక్షేత్రాలు కావడంవల్ల- ఆదాయాల్లో స్వయం సమృద్ధి సాధించగలవు. వీటిలో కొన్ని రాష్ట్ర రాజధానులే కూడా. రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక, పరిపాలనా వనరులపై ఆధారపడకుండా- ఆ వనరులను గ్రామీణాభివృద్ధికి కేటాయించేలా- ఇలాంటి నగరాలకు రాజకీయ, పరిపాలనా స్వయంప్రతిపత్తిని కల్పించాలి. అలా విముక్తమైన నగరాలు చండీగఢ్, పుదుచ్చేరి మాదిరిగా సాధికారత కలిగిన కేంద్రపాలిత ప్రాంతాలు లేదా మినీ-రాష్ట్రాలుగా రూపుదిద్దుకుంటాయి. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ- హాంకాంగ్ తరహా పట్టణ సార్వభౌమాధికారానికి తొలి ఉదాహరణగా నిలుస్తోంది. సమీప గ్రామీణ ప్రాంతాలు అలాంటి సార్వభౌమ నగరాల్లో విలీనం కావాలనుకుంటే, ఆ నిర్ణయాధికారం అక్కడి నివాసితులకే ఉండాలి- తద్వారా స్వచ్ఛందంగా పట్టణ సముదాయాలు ఏర్పడతాయి. ఇలాంటి కీలక భౌగోళిక సర్దుబాటు ఎందుకు అవసరమంటే- సమర్థవంతమైన వృద్ధి, అభివృద్ధిలో పట్టణ ప్రాంతాల నిర్దిష్ట పాత్రను భారత్ చాలాకాలంగా విస్మరిస్తోంది. చైనా నగరాల్లోకి ప్రవేశాన్ని నియంత్రిస్తే, అమెరికాలో బహిరంగ ప్రదేశాల్లో నిరాశ్రయులపై కఠిన చర్యలు మార్కెట్ ఆధారిత పరిష్కారంగా పనిచేస్తున్నాయి. నగర జీవితం నుంచి ప్రయోజనం పొందేవారిని, బంధువులను కలవడానికి వచ్చేవారిని అనుమతిస్తూ, ప్రభుత్వ లేదా ప్రైవేటు భూముల్లో అక్రమంగా నివాసం ఏర్పరచుకోవాలని చూసేవారిని గుర్తించే "అదృశ్య సరిహద్దు" విధానాన్ని భారత్ తనదైన రీతిలో రూపొందించుకోవాలి. నదీ జలాల న్యాయమైన పంపిణీ, సరిహద్దు దాటే కాలుష్య ప్రభావానికి పరిహారం, భారతీయ పౌరులు- చెల్లుబాటయ్యే వీసాలున్న విదేశీయులు అందరికీ నగరాల్లోకి బహిరంగ ప్రవేశం వంటి కఠిన నిర్ణయాలు తప్పనిసరి కానున్నాయి. ఇప్పటికే ఉన్న దాన్ని సూక్ష్మంగా సరిదిద్దుకుంటూ కాలం గడపడం సులభమే గానీ, నిజమైన అవకాశం భవిష్యత్తును పునర్నిర్వచించడంలోనే ఉంది. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఉత్పాదకతను అనూహ్యంగా విస్తరించే భవిష్యత్తు- తప్పనిసరిగా పట్టణ దృగ్విషయమే. జనాభాలో మూడో వంతుకు మాత్రమే కాకుండా, నాలుగో వంతు మందికి సైతం సేవలందించే సామర్థ్యాన్ని మన నగరాలకు కల్పించాలి. అప్పుడే ప్రతిభకు తగిన స్థానం లభించే ప్రజాస్వామ్యానికి సమాన అవకాశాల వేదిక ఏర్పడుతుంది! ■



వారానికి కేవలం గంటన్నర వ్యవధి కండరాల వ్యాయామం చేస్తే.. అన్ని కారణాల మరణ ముప్పులను తగ్గించవచ్చని అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. చేతి పట్టు బలం (గ్రిప్ స్ట్రెంగ్త్) వంటి సాధారణ కొలమానం సైతం- గుండె జబ్బుల ముప్పును సైతం మించి- వృద్ధాప్య ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు నమ్మదగిన సూచికగా నిలుస్తోందని పరిశోధకులు గుర్తించారు. డెబ్బై, ఎనభై ఏళ్ల వయసులో సైతం శరీరం కండరాల వ్యాయామానికి సానుకూలంగా స్పందిస్తుందని, బలాన్ని పెంచుకోవడానికి ఎప్పుడూ ఆలస్యం కాదని ఈ పరిశోధనలు రుజువు చేస్తున్నాయి. సో, వయసుతో నిమిత్తం లేకుండా ఇవాళ్టి నుంచే శారీరక ఆరోగ్యం కోసం కొద్దిపాటి కసరత్తుల పెట్టుబడి పెట్టండి.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# పైకప్పు వాన..



తీవ్ర ఎండలతో అల్లాడుతున్న చైనాలో ఓ వినూత్న శీతలీకరణ విధానం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఉత్తర చైనాలోని షాన్సీ ప్రావిన్స్‌లోని యున్‌చెంగ్ నగరంలో పలు అపార్ట్‌మెంట్ భవనాల పైకప్పులపై ప్రత్యేక పరికరాలను అమర్చారు. ఇవి అత్యంత సూక్ష్మమైన నీటి తుంపరలను గాలిలోకి వెదజల్లుతాయి. ఈ నీటి బిందువులు ఆవిరైనప్పుడు చుట్టుపక్కల గాలి నుంచి వేడిని పీల్చుకుని, ఉష్ణోగ్రతను దాదాపు 8 డిగ్రీల సెల్సియస్ వరకూ తగ్గిస్తాయని చెబుతున్నారు. మన శరీరం చెమట ద్వారా చల్లబడే సూత్రమే దీని వెనుక పనిచేస్తుంది. అయితే, పెద్ద ఎత్తున దీని సామర్థ్యం, నీటి వినియోగం, నాజిల్స్ మూసుకుపోయే అవకాశం వంటి ప్రశ్నలకు ఇంకా స్పష్టమైన సమాధానాలు లేవు. అయినా, యూరప్, అమెరికాల్లో వేడిగాలులు విజృంభిస్తున్న వేళ ఈ ప్రయోగం ప్రపంచవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# టీమిండియాపై ఇంగ్లండ్ భారీ విజయం



నేడు ఇంగ్లండ్‌కు భారత్‌కు మధ్య జరిగిన మూడో టీ20లో టీమిండియాపై 125 పరుగుల తేడాతో ఇంగ్లండ్ భారీ విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 201 పరుగులు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (44 బంతుల్లో 70; 7 ఫోర్లు, 3 సిక్సర్లు) భారీ ఇన్నింగ్స్‌తో మెరిశాడు. మరో ఓపెనర్ జోస్ బట్లర్ (21 బంతుల్లో 36) పర్వాలేదనిపించాడు. ఈ ఇద్దరు తొలి వికెట్‌కు 43 పరుగులో జోడించారు. ఆ తర్వాత భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో ఇంగ్లండ్ స్కోరు మందగించింది. ఒక దశలో 160 నుంచి 170 పరుగులకు పరిమితమవుతుందనుకున్న ఇంగ్లండ్.. చివర్లో సామ్ కరన్ (24 బంతుల్లో 41 నాటౌట్), విల్ జాక్స్ (7 బంతుల్లో 14) మెరుపులతో 200 పరుగుల మార్క్‌ను దాటింది. భారత బౌలర్లలో హర్షిత్ రానా, ప్రిన్స్ యాదవ్ చెరో 2 వికెట్లు తీయగా, అక్షర్ పటేల్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం 202 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన టీమిండియా వరుస వికెట్లు కోల్పోయింది. ఇంగ్లండ్ బౌలర్ల దాటికి భారత బ్యాట్స్‌మెన్స్ వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. జోష్ టంగ్ నాలుగు వికెట్లు, జోఫ్రా ఆర్చర్ మూడు వికెట్లు తీయగా, ఆదిల్ రషీద్ రెండు, విల్ జాక్స్ ఒక వికెట్టు తీశారు. కేవలం 11.4 ఓవర్లలో 76 పరుగులకే టీమిండియా ఆలౌటైంది. భారత బ్యాట్స్‌మెన్స్‌లో వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్ ఇద్దరూ చెరో 13 పరుగులతో టాప్ స్కోరర్లుగా నిలిచారు.

ఇంగ్లండ్ ఇచ్చిన 202 పరుగుల లక్ష్య ఛేదనలో టీమిండియా 11.4 ఓవర్లలో 76 రన్స్‌కే కుప్పకూలింది. జోష్ టంగ్ (4/28), జోఫ్రా ఆర్చర్ (3/29) పేస్ ధాటికి టాప్, మిడిలార్డర్ కుదేలైంది. ఓపెనర్లు అభిషేక్ (10), సూర్యవంశీ (13)తో పాటు ఇషాన్ (13), కెప్టెన్ అయ్యర్ (5), అక్షర్ (10), తిలక్ (3), శివం దూబే (2) పెవిలియన్‌కు క్యూకట్టడంతో జట్టుకు ఘోర పరాభవంతప్పలేదు.

తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లిష్ టీమ్ 20 ఓవర్లకు 201/7 స్కోరు చేసింది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (44 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 70), ఆల్‌రౌండర్ సామ్ కరన్ (41 నాటౌట్), జోస్ బట్లర్ (36) మెరుపులు మెరిపించారు. భారత బౌలర్లలో ప్రిన్స్, హర్షిత్ చెరో రెండు వికెట్లు తీశారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇంగ్లండ్ 2-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇరు జట్ల మధ్య నాలుగో టీ20 గురువారం జరుగుతుంది.

## ఆతిథ్య అమెరికాకు ఓటమి.. క్వార్టర్స్‌లోకి ప్రవేశించిన బెల్జియం

**సియాటెల్:** ఫిఫా వరల్డ్‌కప్‌లో ఆతిథ్య జట్ల పోరు ముగిసింది. టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న అమెరికా .. రౌండ్16 మ్యాచ్‌లో ఓటమి పాలైంది. బెల్జియం 4-1 గోల్స్ తేడాతో అమెరికాను ఓడించి క్వార్టర్స్‌లోకి ప్రవేశించింది. బెల్జియం ప్లేయర్ చార్లెస్ డీ కెటిలేరి రెండో గోల్స్ చేశాడు. ఈ మ్యాచ్‌లో అమెరికా డిఫెన్స్ బలహీనత బయటపడింది. బెల్జియం దూకుడును ఏమాత్రం అమెరికా డిఫెండర్లు అడ్డుకోలేకపోయారు. అమెరికా ఫార్వర్డ్ ప్లేయర్ ఫొలారిన్ బలోగన్ ఈ మ్యాచ్‌లో ఆడాడు. ట్రంప్ జోక్యంతో అతనిపై ఓ మ్యాచ్ సస్పెన్షన్‌ను ఫిఫా రద్దు చేసిన విషయం తెలిసిందే. వివాదాస్పద రీతిలో బలోగన్‌ను ఆడించారు. అయినా కానీ అమెరికాకు ఆ అంశం కలిసిరాలేదు. బెల్జియం తరపున డీ కెలిటేరి 9, 33 నిమిషాల్లో, వానకేన్ 57వ నిమిషంలో, లుకాకు 93వ నిమిషంలో గోల్ చేశాడు. ఇక అమెరికా తరపున



టిల్‌మాన్ 31వ నిమిషంలో గోల్ చేశాడు. బెల్జియంతో మ్యాచ్‌లో మరీ పేలవంగా అమెరికా ఆడినట్లు ఫుట్‌బాల్ నిపుణులు చెబుతున్నారు. ఇక ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చిన మెక్సికో, కెనడా, అమెరికా దేశాలు ఈ టోర్నీ నుంచి ఔటయ్యాయి.

## స్పోర్ట్స్

### సంజూ శాంసన్‌కు మరో షాక్?



టీమిండియా ఓపెనర్ సంజూ శాంసన్‌కు మరో షాక్ తగలనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే జింబాబ్వే టూర్‌కు దూరమైన అతను.. ఏషియన్ గేమ్స్ జట్టులోనూ స్థానంలో కోల్పోనున్నట్లు క్రీడా వర్గాలు అంటున్నాయి. గత నెలలో భారత సెలెక్టర్లు 15 మంది సభ్యుల ఏషియన్ గేమ్స్ జట్టును ప్రకటించారు. ఈ జట్టులో సంజూ శాంసన్ కూడా ఉన్నాడు. ప్రస్తుతం ఈ జట్టు నుంచి కూడా సంజూను తప్పించాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు సమాచారం. యువ ఆటగాళ్లకు అవకాశాల పేరుతో సంజూ టీ20 కెరీర్‌కు ఫుల్‌స్టాప్ పెట్టాలని కొందరు బీసీసీఐ పెద్దలు యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా వైభవ్ సూర్యవంశీ విషయంలో బీసీసీఐపై భారీ ఒత్తిడి ఉందని, అతడికి అవకాశాలు ఇవ్వడం కోసమే సంజూను శాశ్వతంగా తప్పించే ప్లాన్ జరుగుతుందని అతని అభిమానులు అనుకుంటున్నారు. కాగా, ఐర్లాండ్ సిరీస్, ఆతర్వాత ఇంగ్లండ్‌తో జరిగిన తొలి రెండు టీ20ల్లో దారుణంగా విఫలమైన సంజూ శాంసన్‌ను జింబాబ్వే పర్యటనకు ఎంపిక చేయని విషయం తెలిసిందే. విశ్రాంతి పేరుతో సెలెక్టర్లు అతన్ని తప్పించారన్న ప్రచారం జరుగుతుంది. ఈ సిరీస్‌కు సంజూ స్థానంలో యువ వికెట్‌కీపర్ బ్యాటర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్‌కు అవకాశం కల్పించారు. ప్రస్తుత ఇంగ్లండ్ పర్యటన తర్వాత భారత జట్టు మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. ఏషియన్ గేమ్స్ విషయానికొస్తే.. ఈ ఖండాంతరం క్రీడలు సెప్టెంబర్ 19- అక్టోబర్ 4 మధ్యలో జరుగనున్నాయి. జింబాబ్వే పర్యటనకు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (సి), వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ (విసి), ఇషాన్ కిషన్ (డబ్ల్యుకె), శివమ్ దూబే, సూర్యాంశ్ షెడ్గే, రింకూ సింగ్, హర్ష్ దూబే, వరుణ్ చక్రవర్తి, ప్రిన్స్ యాదవ్, యశ్ ఠాకూర్, అశోక్ శర్మ, మయాంక్ యాదవ్, ప్రభ్‌సిమ్రన్ సింగ్ (విసి) ఏషియన్ గేమ్స్‌కు భారత జట్టు: శ్రేయస్ అయ్యర్ (సి), తిలక్ వర్మ, రవి బిష్ణోయ్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, జస్ప్రీత్ బుమ్రా, సంజు శాంసన్, అక్షర్ పటేల్, హర్షిత్ రాణా, ఇషాన్ కిషన్, వాషింగ్టన్ సుందర్, అర్ష్‌దీప్ సింగ్, శివం దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ

## కృతి శెట్టి: బేబీ పింక్‌లో బాడీ - గ్లామ్ ఫోటోషూట్ & రైజింగ్ ఫిల్మ్ కెరీర్



# ప్రతి రోజు ఒక కొత్త బ్రాండ్: కోట్లు కొల్లగొడుతున్న జాన్వీ!



బాలీవుడ్ స్టార్ కిడ్, టాలీవుడ్ క్రేజీ బ్యూటీ జాన్వీ కపూర్ వెండితెరపైనే కాదు.. డిజిటల్ ప్రపంచంలోనూ తిరుగులేని సామ్రాజ్యాన్ని సృష్టిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 2.67 కోట్లకు పైగా ఉన్న ఫాలోయింగ్, ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఉన్న క్రేజ్‌ను ఈ యంగ్ బ్యూటీ క్యాష్ చేసుకుంటున్న తీరు చూస్తుంటే ట్రేడ్ వర్గాలు సైతం ముక్కున వేలేసుకుంటున్నాయి. జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్లు ఈ భామతో ప్రమోషన్స్ చేయించేందుకు క్యూ కడుతుండటంతో జాన్వీ సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రస్తుతం కార్పొరేట్ కంపెనీల డిజిటల్ షోరూమ్‌లుగా మారిపోయాయి.

ఇన్‌స్టాగ్రామ్‌లో జాన్వీ కపూర్ పోస్ట్ చేసే ఒక్కో ప్రమోషనల్ కంటెంట్ వెనుక భారీ వ్యాపార సామ్రాజ్యం దాగి ఉంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..ఈ భామ ఒకే ఒక్క యాడ్ పోస్ట్ లేదా రీల్ కోసం సుమారు 7 లక్షల నుండి 10 లక్షల వరకు వసూలు చేస్తోంది. అలాగే ఎక్స్ ఖాతాలో చేసే పోస్టులకు లక్షల్లో డిమాండ్ చేస్తోంది. కేవలం విడివిడి పోస్టులే కాకుండా ఒప్పో, లెన్స్‌కార్ట్, తుమి, హావెల్స్ వంటి అగ్రశ్రేణి కంపెనీలకు గంపగుత్తగా (బల్క్ ప్యాకేజీ) బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. ఏడాదికి 1 కోటి నుండి 2.5 కోట్ల వరకు ఒప్పందాలు కుదుర్చుకుంటోందని టాక్ వినిపిస్తోంది.

నెలవారీ లెక్కలు చూస్తే.. జాన్వీ కపూర్ డిజిటల్ ఆదాయం ఊహకందని స్థాయిలో ఉంది. ఒక నెలలో కనీసం డజనుకు పైగా విభిన్న బ్రాండ్స్ (లైఫ్ స్టైల్, గ్యాడ్జెట్స్, బ్యూటీ ప్రొడక్ట్స్) ప్రకటనలను నిరంతరాయంగా పోస్ట్ చేస్తూనే ఉంటుంది. ఈ రకంగా చూసినా.. సోషల్ మీడియా వేదికల ద్వారానే ఈ బ్యూటీ నెలవారీ ఆదాయం 1.5 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా. ప్రస్తుతం డిజిటల్ మార్కెట్లో ఇంతటి క్రేజ్, కమర్షియల్ వాల్యూ ఉన్న మరో స్టార్ బ్యూటీ బాలీవుడ్‌లో లేరనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

కేవలం డిజిటల్ ప్రమోషన్స్ మాత్రమే కాకుండా... సినిమాల పరంగానూ జాన్వీ కపూర్ పారితోషికం ఆకాశాన్ని తాకుతోంది. హిందీ చిత్రసీమలో ఈ భామ నటిస్తున్న ఒక్కో సినిమాకు బడ్జెట్ – ప్రొడక్షన్ హౌస్‌ను బట్టి సుమారు 5 కోట్ల నుండి 6 కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకుంటోంది. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలతో పాటు గ్లామర్ పాత్రలకు సమన్యాయం చేస్తుండటంతో బాలీవుడ్ మేకర్స్ ఈ యంగ్ బ్యూటీ అడిగినంత ఇచ్చేందుకు వెనుకాడటం లేదు.

మరోవైపు.. సౌత్ ఇండియాలో (టాలీవుడ్‌లో) జాన్వీ కపూర్ ఎంట్రీ ఒక సంచలనంగా మారింది. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటించిన –దేవర– చిత్రానికి గానూ దాదాపు 2 కోట్ల నుండి 3 కోట్ల వరకు పారితోషికం అందుకున్నట్లు టాలీవుడ్ టాక్. ఇక గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ క్రేజీ ప్రాజెక్ట్ –పెద్ది– కోసం దాదాపు 4 కోట్ల పారితోషికాన్ని వసూలు చేసిందని ప్రచారం ఉన్నా.. దానిపై అధికారికంగా క్లారిటీ లేదు. ఇలా సినిమాలు, బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ జాన్వీ కపూర్ సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది.

## శివంగి వర్మ సొగసైన లుక్స్



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com